ANDHRA JYOTI, Vijayawada Regd. No. 375 ★★★ Telephone : 1343

చందారేట్లు

	విలేకరి ద్వారా	పోస్టుద్వారా
	రు. న.పై.	రు. న.పై.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

సర్క్యులేషన్ మేనేజర్ :
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ప్రాసెస్ బ్లాకులు
ఆఫ్‌టోన్, లైన్ బ్లాకులు సకాలంలో చేసియివ్వగలము
వివరాలకు వ్రాయండి : ఆంధ్రజ్యోతి పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 3 :: సంచిక 67 | విజయవాడ, సెప్టెంబర్ 7, 1962 శుక్రవారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

వంశధార ప్రాజెక్టుపై ఒరిస్సా, ఆంధ్ర ఇంజనీర్ల ఒప్పందం

ఈ నెల 30 వ తేదీన భువనేశ్వర్‌లో లాంఛనంగా సంతకాలు జరుగుతాయని

మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ప్రకటన

సీలేరు ఒడంబడిక ఉభయ రాష్ట్రాలకు లాభదాయకం కాగలదని కూడా వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 6—

వంశధార ప్రాజెక్టు నిర్మాణంపైన ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ ఇంజనీర్ల మధ్య ఒప్పందం జరిగిందని ఈ రోజున మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి తెలియ జేశారు.

మంత్రి శ్రీసుబ్బారెడ్డి పత్రికావిలేకరులతో మాట్లాడుతూ, ఈ ఒప్పందం పైన లాంఛనంగా ఈ నెల 30 వ తేదీన భువనేశ్వర్‌లో సీలేరు ప్రాజెక్టు జాయింట్ కంట్రోల్ బోర్డు సమావేశం జరిగినప్పుడు సంతకాలు జరుగుతాయని తెలిపారు.

ఈ వంశధార ప్రాజెక్టు స్కీము ప్రకారం నీరాడి వద్ద డైవర్షన్ వెయిర్‌ను ఒక కోటి నలభై లక్షల రూపాయల ఖర్చుతో నిర్మిస్తారు దీని కింద 20 వేల ఎకరాల భూమి సాగులోకి రాగలదు.

ఒరిస్సా వారు 6,7వేల ఎకరాల భూమిని సాగులోకి తీసికొనిరావడానికి కూడా పీట కడుగుతుంది. దానికి కాగల ఖర్చును భరించడానికి వారు అంగీకరించారు.

ఆనకట్ట నిర్మాణం గొట్టవద్ద జరుగుతుంది. దానికింద మూడు లక్షల ఎకరాల భూమి సాగులోకి రాగలదు. ఈ స్కీము కు మొత్తం 14 కోట్ల రూపాయల వరకు ఖర్చు అవుతుంది.

ఈ పథకానికి కేంద్ర జల, విద్యుత్ కమిషన్ వారి ఆమోదం లభించిన మీదట పనులను ప్రారంభిస్తారు.

సీలేరు ఒప్పందం గురించి ప్రస్తావిస్తూ అది ఉభయ రాష్ట్రాలకు లాభదాయకంగా వుంటుందన్నారు.

గుంటవాడవద్ద అనకట్టను నిర్మించిన పక్షంలో తక్కువ ఖర్చుకాగలదని మనము తెలియజేశామని. అది బలంగా వుంటుందని కూడా మనము చెప్పామని, అయితే, ఈ ఒప్పందం ప్రకారం మన వాటాఖర్చు 12 కోట్లకు మించకుండా వుండాలని నిర్ణయించారని, దాన్నిమించిన ఖర్చును భరించడానికి ఒరిస్సా అంగీకరించిందని ఆయన తెలిపారు.

అంతే కాకుండా, అదనంగా 30 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయడానికి అవకాశం వుంటుందని కూడా ఆయన అన్నారు.

బలిమెల, గుంటవాడ, దిగువ సీలేరు పథకాలను అమలు పరచడంవల్ల మొత్తం మూడున్నర లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అవకాశాలు కలుగుతాయని, బలిమెలవద్ద దున వాటాఖర్చు ఎన్నోందుకోట్లు అని, గుంటవాడవద్ద వెయిర్ నిర్మాణానికి అరుకోట్లు ఖర్చు అవుతుందని, దిగువ సీలేరు ప్రాజెక్టు ఎనిమిదికోట్లు ఖర్చు అవుతుందని

ఈ పథకాలవల్ల రాష్ట్రానికి పూర్తి ప్రయోజనాలు సిద్ధించగలవని శ్రీ సుబ్బారెడ్డి వివరించారు.

శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం తప్పక అంగీకరిస్తుందన్న విశ్వాసాన్ని ఆయన పునరుద్ఘాటించారు.

పోచంపాడువద్ద అనకట్టకు పునాదులు వేయడం జరగిందని, వని చురుకుగా జరుగుతున్నదని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

సెప్టెంబర్ 16 వ తేదీన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం జరుగుతుందని, గుంటవాడ వద్ద వెయిర్ నిర్మాణానికి కాగల ఆరుకోట్ల రూపాయలను సమకూర్చుకొనడానికి ఇతర ప్రాజెక్టుల నుంచి చేయదగు నష్టబాట్లపై నిర్ణయాలు తీసికొంటారని శ్రీ సుబ్బారెడ్డి తెలిపారు.

భువనేశ్వర్‌లో 30 వ తేదీన సీలేరు జాయింట్ కంట్రోల్‌బోర్డు సమావేశమైనప్పుడు దాని స్వరూప స్వభావాలపై తుది నిర్ణయాలు జరుగుతాయని ఆయన అన్నారు.

సీలేరు ప్రాజెక్టుపై ఒప్పందం

శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రకటన

విజయవాడ, సెప్టెంబర్ 6—బలిమెల వద్ద సీలేరు నదిపై అనకట్టను నిర్మించాలన్న విషయంలో తిరుగులేని ప్రతిపాదనతో ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ హైదరాబాద్ వచ్చారని, ఆయన కోరిన విధంగా ట్రాన్స్ బేసిన్ మళ్ళింపు జరిగిన పక్షంలో 4100 క్యూసెక్కుల నీరు మొదట విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి, ఆ తర్వాత వ్యవసాయానికి ఉపయోగింపబడుతుందని ప్రజాపార్టీ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నిన్న యిక్కడ ప్రకటించారు.

(మిగతా 2 వ పేజీలో)

ఇండొనీసియాకు ఇండియా నిరసన

జకర్తాలో భారత జాతీయ గీతాన్ని అలాపిస్తుండగా అల్లరి జరిగినందుకు

జకర్తా, సెప్టెంబర్ 6—ఆసియా క్రీడోత్సవాల ముగింపు రోజున ఇండియా ఫుట్‌బాల్ జట్టు విజయాన్ని సాధించినప్పుడు భారత జాతీయ గీతాన్ని ఆలాపిస్తుండగా అక్కడ చేరిన జనం పరిక్షిప్తులై అల్లరి చేయడం జరిగినందుకు ఇండొనీసియా ప్రభుత్వానికి న్యూఢిల్లీ నిరసన తెలిపింది.

ఇండియా రాయబారి శ్రీ ఎ. బి. పంత్ నిరసన పత్రాన్ని ఇండొనీసియా విదేశాంగ మంత్రికి అందజేశారు.

ఫుట్‌బాల్ మ్యాచ్ ఫైనల్స్‌లో ఇండియా ఆడుతుండగా ప్రేక్షకులలో ఎక్కువ మంది అల్లరి చేశారు. ఇండియా జట్టు విజయం సాధించిన తరువాత భారత జాతీయ గీతాన్ని ఆలపిస్తుండగా అది వినపడకుండా వాద్యగోల చేశారు.

ఈ విధంగా చేయడం అటలో పాల్గొంటున్న దేశానికి అవమానంగా ఇక్కడి భారతీయులు, మరికొందరు విదేశీయులు భావిస్తుండగా, ఆ సమయంలో అక్కడ వున్న కార్యాచరణ సంఘంలోని ఇండొనీసియా ప్రభుత్వాధికారి ఒక్కరూకూడా అల్లరి మూకను అదుపులో పెట్టడానికి ప్రయత్నించలేదు.

అంతేకాక ప్రముఖుల గ్యాలరీలో వున్న కొందరు ఇండొనీసియనులుకూడా ఈ కేకలు వేయడంలో పాల్గొనడం జరిగింది.

స్టేడియంలో వున్న ఇండియారాయబారికి ఇండొనీసియా అధికారి ఎవరూ కూడా తమ విచారాన్ని తెలియజేయలేదు.

ఆట అయిన తరువాత బహుమతుల ప్రదానం సమయంలో దక్షిణ కొరియా ఆటగాళ్ళకు రన్నర్స్ షీల్డులు బహూకరిస్తుండగా ప్రేక్షకులు పెద్దగా హర్షధ్వానాలుచేశారు.

ఇండొనీసియాలో ఇండియా వ్యతిరేక భావాలు ఏర్పడిదంపై ఇండియా రాయబారి ప్రెసిడెంట్ సుకర్నోతో సుక్రవారం చర్చింతనున్నారు.

పదవీ విరమణ చేస్తున్న గవర్నర్ శ్రీ సచార్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నెల మూడవ తేదీన జూబిలీ హాలులో విందు చేసినప్పటి చిత్రం

ఆరుగురు మంత్రులకు గృహాల నిర్మాణం

రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం

పంచాయతీ సమితుల, జిల్లా పరిషత్తుల చట్టం సవరణ బిల్లు కూడా పరిశీలన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 6—

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నేడిక్కడ జరిగిన సమావేశంలో పంచాయతీ సమితుల, జిల్లా పరిషత్తుల చట్టం సవరణ బిల్లును పరిశీలించింది.

శాసన సభ్యులు సమితుల, జిల్లా పరిషత్తుల అధ్యక్షపదవులను స్వీకరించవచ్చునా లేదా అన్న సమస్యను గురించి మంత్రివర్గంవారు చర్చించారు, ఈ విషయమై ఎట్టి నిర్ణయాన్ని తీసికొనలేదు.

ఆరుగురు మంత్రులకు ఒక్కొక్కటి 85 వేల రూపాయల ఖర్చుతో ఇళ్ళు కట్టించడానికి మంత్రి వర్గం నిశ్చయించింది.

బేగంపేటలో ప్రస్తుతం విద్యామంత్రి వుంటున్న ఇంటి ఆవరణలో ఈ ఇళ్ళను నిర్మిస్తారు.

ప్రస్తుతం కొందరుమంత్రులు ప్రయివేట్ ఇళ్ళలో వుంటున్నందున అద్దెలు చెల్లించవలసి వస్తున్నదని, దానికంటె ప్రత్యేకంగా ఇళ్ళను నిర్మించడం మంచిదని మంత్రివర్గం భావించినట్టు తెలియవచ్చింది.

మంత్రివర్గం తిరిగి సెప్టెంబర్ 16 వ తేదీన సమావేశ మౌతుంది.

ఇండియా-చైనా మైత్రీ సంఘం

కార్యకలాపాలు సన్నగిలినట్టు హోంమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6— ఇండియా-చైనా మైత్రీ సంఘం కార్యకలాపాలు ఈ మధ్య సన్నగిల్లాయని హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి నేడు లోకసభలో పేర్కొన్నారు.

ఆ సంఘం ప్రధాన లక్ష్యమైన "హిందీ-చీని భాయ్ భాయ్" ఉద్యమానికి ఇక విలువ లేనందున, ఇప్పుడు దీనికోసమై ఆ సంఘం కృషిచేస్తున్నదని శ్రీ హోదు రాయవా ప్రశ్నించారు.

అంతకు పూర్వం శ్రీ హెచ్. వి. కామత్ అడిగిన ప్రశ్నకు హోం వ్యవహారాల డిప్యూటీ మంత్రి శ్రీ వి. ఎన్. దాతార్ సమాధానమిస్తూ, ఆ సంఘానికి ప్రభుత్వం అందజేసే ఆర్థిక సహాయాన్ని 1960 నుంచి నిలిపివేయడం జరిగిందని చెప్పారు.

ఇండియానుంచి 24,700 టన్నుల చక్కెర కొనుగోలు

అమెరికా వ్యవసాయ శాఖ ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబర్ 6— అమెరికా ప్రపంచవ్యాప్త కొనుగోలు పథకం కింద ఇండియా, కొమింటాంగ్ చైనా, ఫిజీదీవులు, ఆస్ట్రేలియా, టర్కీ, దక్షిణాఫ్రికాలనుంచి 108, 164 టన్నుల చక్కెర కొనుగోలు చేయడానికి వ్యవసాయశాఖ నిన్న అనుమతించింది.

అమెరికా రాష్ట్రాలనుంచి 322,678 టన్నులు కొనడానికి కూడా అనుమతిందడం జరిగింది.

ప్రపంచ వ్యాప్త కొనుగోలు పథకంకింద తక్కువ ధరలతో ఇండియా 24,700 షార్టు టన్నుల చక్కెరను అమెరికాకు విక్రయించవచ్చు.

ఈ కోటా విక్రయంవల్ల వచ్చే సొమ్ములో నూటికి 15 వంతులు మొత్తాన్ని అమెరికా మిగులు వస్తువులను ఖరీదు చేయడానికి ఇండియా తన సమ్మతిని తెలిపిందని, ఇండియా ప్రతిపాదనను పూర్తిగా ఆమోదించడం జరిగిందని వ్యవసాయశాఖ విడుదల చేసిన ప్రకటనలో తెలియజేశారు.

బడుగు దేశాలకు ఆహార పదార్థాల సరఫరా

సమితి కార్యక్రమానికి ఇండియా విరాళం

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 6— ప్రపంచంలోని బడుగు దేశాలలోని అన్నార్తులకు ఆహారం సరఫరా చేయడానికి సమితి రూపొందించిన బృహత్తర కార్యక్రమానికి అయిదు లక్షల డాలర్లు సహాయం చేయడానికి ఇండియా వాగ్దానం చేసింది.

సన్న 41 దేశాలు 860 లక్షల డాలర్లు సహాయం చేయగలమని చెప్పినప్పటికి 10 కోట్ల డాలర్ల లక్ష్యం పూర్తిగా సమకూరలేదు.

సమితి, ఆహార వ్యవసాయ సంస్థ సంయుక్తంగా నిర్వహించే ఈ కార్యక్రమం క్రింద మూడు సంవత్సరాలు ఆహారం, నిధులు సహాయం చేయడం జరుగుతుంది.

నేపాలీ గెరిల్లా దళాలచే పోలీసుల హత్య

ముజఫర్‌పూర్, సెప్టెంబర్ 6— నేపాల్ సరిహద్దు జిల్లాలోని భగవాన్‌పూర్ పోలీస్ స్టేషన్‌ను నేపాలీ గెరిల్లా దళాలు ధ్వంసపరచడం చేసి దానిలోని మగ్గురు పోలీసు అధికారులను, ఒక హెడ్ కానిస్టేబుల్‌ను, మరి ఆరుగురిని చంపివేశారని నిన్న ఇక్కడ నేపాలీ కాంగ్రెస్ వర్గాలకు అందిన వార్తలు తెలియజేశాయి.

చిటవన్ జిల్లాలో ఆగస్టు 30 వ తేదీన జరిపిన దాడిలో గెరిల్లా దళాలు అనేకమంది నేపాలీ సైనికులను గాయపరచినట్లు కూడా వార్తలు అందినవి.

అల్జీరియా సంక్షోభం తుది పరిష్కారం

ప్రత్యర్థి వర్గాల నాయకుల మధ్య ఒప్పందం

ఆరు సైనిక మండలాల అధిపతులు సమావేశమై వివరాలను రూపొందిస్తారని ఖైదర్ ప్రకటన

అల్జీర్స్, సెప్టెంబర్ 5—

ఈ వారారంభంలో అంతర్యుద్ధం ప్రారంభం కావడంతో మరింత క్షీణించిన అల్జీరియా సంక్షోభాన్ని తుదముట్టి చడంపై నిన్న ఇక్కడ జరిపిన చర్చలలో అల్జీరియన్ నాయకులు ఒక ఒప్పందానికి వచ్చారు.

ఈ ఒప్పందం ఆరు సైనిక మండలాల నాయకులు రూపొందిస్తారని పోలిట్ బ్యూరో ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖైదర్ ప్రకటించారు.

అల్జీరియాలో జనరల్ ఎన్నికలు బహుశా సెప్టెంబర్ 16 వ తేదీన జరుగవచ్చునని, పోలిట్ బ్యూరో బాధ్యత క్రింద అల్జీర్స్ "నిస్సైనిక మండలం" కాగలదనిఆయన తెలియజేశారు.

సంక్షోభ కారణంగా తన సభ్యత్వానికి రాజీనామా ఇచ్చిన మహమ్మద్ బౌడియా పోలిట్ బ్యూరో బయటనే వుంటారని ఖైదర్ పేర్కొన్నారు.

మూడవ, నాలుగవ సైనిక మండలాల సైనికాధికారులతో, తర్చలు జరిపిన తరువాత ఖైదర్ మాట్లాడుతూ పై విషయాలు చెప్పారు.

తర్చలు ముగిసిన వెంటనే బెన్‌బెల్లా విలియాపోర్ కమాండర్ కర్నల్ హస్సాన్ హెలి కార్టర్‌లో, బెల్లా సైన్యాలకు, విలియాపోర్ సైన్యాలకు మధ్య జరుగుతున్న పోరాటాన్ని నిలవడానికి, పోరాట విరమణ ప్రకటించాడాని ఆర్ఎన్ఎ విల్ వెళ్ళారు.

అల్జీర్స్‌కు దక్షిణంగాను, పశ్చిమంగాను పోరాటం కొనసాగుతున్నట్టు నాలుగవ సైనిక మండలం ప్రతినిధి ఒకరు చెప్పారు.

అల్జీర్స్ వీధులలో త్వరలో మంతుపాకులు కనపడవని, అల్జీర్స్ అనతికాలంలో నందనవనంగా తయారౌతుందని ఖైదర్ ఉద్ఘాటించారు.

జనరల్ ఎన్నికలకుముందే తమ గెల్లాడళాలను జాతీయసైన్యంతో విలీనంచేయడానికి మూడవ, నాలుగవ సైనికమండలాలు అంగీకరించాయని, ఇది తమకు పూర్తి విజయమని ఆయన పేర్కొన్నారు.

బౌడియాతుకాని, బెల్‌కాసిం క్రిమినల్‌గాని భవిష్యత్తులో రాజకీయాలలో పోటు వుండదని మహమ్మద్ ఖైదర్ ప్రకటించారు.

అల్జీర్స్‌లోని సైనికులందరినీ వుపసంహరించి, వారి స్థానంలో పోలీసులను నియమించడం జరుగుతుంది. అయితే ఆరుసైనిక మండలాలనుంచి సమానబలంగల ఒక్కొక్క దళం అల్జీర్స్ బయటవుంటుంది.

అల్జీరియాలో పోరాటం : పదిమంది మృతి

ఇరువర్గాలమధ్య మొన్న పోరాట విరమణ ఒప్పందం తుదిరినప్పటికి నిన్న అల్జీరియాలో ఇంకా పోరాటం జరుగుతున్నదని. దానిలో కనీసం పదిమంది సైనికులు చనిపోయి వుంటారని నాలుగవ సైనికమండలం (అల్జీర్స్ ప్రాంతం) నిన్న ప్రకటించింది.

పోరాట విరమణ ప్రకటించినప్పటికి శ్రీ బెల్లాను సమర్థిస్తున్నకర్నల్ బౌమెదియాని అల్జీర్స్‌పైకి పురోగమించడానికి ప్రయత్నం జరుపుతూనే వున్నారని. తత్ఫలితంగా అమేలి, బ్రజా, మస్సెనాలవద్ద తీవ్రపోరాటం జరిగిందని ఆ సైనికమండలం విడుదల చేసిన ప్రకటనలో ఆరోపించారు.

విద్యుచ్ఛక్తిపథకాలు: పదికోట్లు అదనపు కేటాయింపు

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబర్ 6— తృతీయ ప్రణాళిక కేటాయింపులలో కొన్ని సర్దుబాట్లు జరిపి, విద్యుచ్ఛక్తి పథకాలకు అదనంగా పదికోట్ల రూపాయలను సమకూర్చడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోచిస్తున్నది.

ఈ విషయాన్ని ఈ నెల 16 వ తేదీన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయిస్తారని తెలుస్తున్నది.

కాంగో సమైక్యంపై ఉథాంట్ పథకం

వెంటనే అమలుకు చర్యలు తీసుకోవాలని సమితి ముఖ్య ప్రతినిధికి ఆదేశం

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 6—

కటాంగాను తిరిగి కాంగోలో విలీనం చేయడానికి తాను రూపొందించిన పథకంలోని సూత్రాలన్నింటినీ అమలుజరపడానికి వెంటనే చర్యలు తీసుకొనవలసిందిగా కాంగోలోని తన ముఖ్య ప్రతినిధిని ఆదేశించినట్టు సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నిన్న ప్రకటించారు.

రెండురోజుల క్రితం కటాంగా ప్రెసిడెంట్ షోంబే ఆమోదించిన ఈ పథకం ప్రకారం కాంగోకు ఫెడరల్ వద్దతి ప్రభుత్వం ఏర్పాటు కాగలదు

రాష్ట్రాలకు తమఅంతరంగిక పరిపాలన, పన్నుల విధింపు అధికారాలు వుంటాయి.

కేంద్రప్రభుత్వానికి విదేశ వ్యవహారాలు, రక్షణ, కస్టమ్స్, ద్రవ్యంపై కంట్రోలు, విశేష వాణిజ్యం, తంతి, తపాలా, టెలీఫోన్ వగైరాల శాఖలపై ఆధిపత్యం వుంటుంది.

ప్రెసిడెంట్ షోంబే, ప్రధాని అదౌలాలు తన పథకాన్ని ఆమోదించడంవల్ల, కటాంగా వేర్పాటు సాకలన్నీ వదులుకోడం జరిగినట్టేనని ఇక్కడ చేసిన ఒక ప్రకటనలో ఉథాంట్ ఉద్ఘాటించారు.

పథకంలోని ప్రధాన సూత్రాలను అమలుజరపడంలో కాంగో నాయకుల చిత్తశుద్ధి వెల్లడౌతుందని ఆయన అన్నారు.

ఈ పథకం ప్రాతిపదికగా తమ విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకొంటామని కేంద్రప్రభుత్వం, కటాంగా అధికారులు అంగీకరించారు. అందుచేత కటాంగాలో ఇటుపై ఏ ఒక్కరూ కూడా బలప్రయోగానికి దిగకుండా వుండాలని, ఇది మొదటి ప్రధాన విషయమని ఆయన పేర్కొన్నారు.

తన పథకాన్ని అనేక దేశాలు ఆమోదించడం తనకు సంతృప్తికరంగా వుందని. పథకాన్ని పూర్తిగా అమలుజరిపే వరకు ఈ సహకారం వుండగలదని తాను ఆశిస్తున్నానని ప్రధాన కార్యదర్శి ఉథాంట్ పేర్కొంటారు.

ఉథాంట్ ప్రతిపాదనను బహిరంగంగా సమర్థించిన దేశాలలో అమెరికా, బెల్జియం, పశ్చిమ జర్మనీ, ఇటలీ, ఆస్ట్రేలియాలు వున్నాయి.

కామినా స్థావరంలో కాంగో సైనికులు : షోంబే విమర్శ

ఎలిజబెత్ విల్, సెప్టెంబర్ 6— కామినా స్థావరంలో 700 మంది కాంగోజాతీయ సైనికులు వుండడం కనిష్టపు చర్య అని ప్రెసిడెంట్ షోంబే నిన్న విమర్శించారు.

సమితి కాంగో కార్యక్రమాలపాలు ప్రధానాధికారి వ్రాసిన లేఖకు షోంబే సమాధానమిస్తూ పైవిధంగా అన్నారు.

ఆహార ధాన్యాల ధరలు

పెరుగుదలకు ఎట్టి అవకాశంలేదని రాజ్య సభలో మంత్రి శ్రీ పాటిల్ ప్రకటన

అత్యవసర సమయాలలో ఏ ప్రాంతానికైనా సరఫరాకు తగినన్ని నిల్వలు కలవని వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6—

భారత దేశంలోని ఏ ప్రాంతంలోనైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు సరఫరా చేయడానికి తగు ఆహార ధాన్యాల నిల్వలు వున్నవని ఆహార వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ఎస్ కె పాటిల్ నేడు రాజ్యసభలో స్పష్టం చేశారు

ఆహారధాన్యాల నిల్వలు బాగానే వున్నందువల్ల, ధరలు అధికంగా పెరుగుతున్న పరిణామంలో న్యాయం లేదని ఆయన అన్నారు.

మహారాష్ట్రంలో దుర్భిక్షానికి గురిఅయిన ప్రాంతాలలో ఆహారధాన్యాల ధరలు పెరిగిపోతున్నవని, వాటిని అదుపులో పెట్టడానికి ప్రభుత్వం సమీక్షలను తీసుకొన్నదని శ్రీ గడుక్వాడ్ అడిగిన ప్రశ్నకు శ్రీ పాటిల్ ఈ సమాధానమిచ్చారు.

అంతకుముందు శ్రీ శ్రీ కృష్ణ చంద్ర అడిగిన ప్రశ్నకు వ్యవసాయశాఖలో మంత్రి శ్రీ రామసుభగ్‌సింగ్ సమాధానమిస్తూ జూన్ నెలలో రెండు మూడు వారాలుపాటు ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, కోస్తా జిల్లాలలోను, మద్రాసు రాష్ట్రంలోను, ఈశాన్యభారతంలోను వర్షాలు పడలేదని చెప్పారు.

దాంవల్ల ఆయా ప్రాంతాలలోను, మహారాష్ట్ర మైసూరు, కేరళ రాష్ట్రాలలోను నాట్లు పడడానికి ఆలస్యమైనదని ఆయన చెప్పారు.

"ఏం : వడ్డించమంటారా?"
"వద్దులే ! ఇంకా ఆకలిగా లేదు."

1962 సెప్టెంబర్ 7 శుక్రవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
భాద్రపద శుద్ధ అష్టమి
అష్టమి : రా॥ 12-30
జ్యేష్ఠ : తె॥ 5-29
వర్జ్యం: ప॥ 10 09 నుంచి 11-50వరకు

* * *

1962 సెప్టెంబర్ 8 శనివారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
భాద్రపద శుద్ధ నవమి
నవమి : రా॥ 12-28
మూల : తె॥ 5-58
వర్జ్యం: ప॥ 1-39 నుంచి 3-17 వరకు
తె॥ 4-20 నుంచి 5-48 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

ఆంధ్ర–ఒరిస్సా ఒప్పందం

సీలేరు నదీజలాల వినియోగంపై ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాల మధ్య జరిగిన ఒప్పందం ఒకవిధంగా చరిత్రాత్మకమైనది. ఇరుగు పొరుగున వున్న రెండు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకునే వైఖరిని అనుసరిస్తే, ఎట్టి తగాదాలనైనా సులభంగా పరిష్కరించుకొనవచ్చు ననడానికి ఇది నిదర్శనం. ఇంకా అపరిష్కృతంగా మిగిలివున్న కృష్ణా, గోదావరి జలాల వివాదాన్ని కూడా ఇదే విధమైన సమరస ధోరణితో పరిష్కరించుకొనడానికి ఇది ఆదర్శం.

గుంటివాడ వద్ద డామ్ నిర్మించడం చౌక అయినప్పటికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒరిస్సా వాదాన్ని మన్నించి, బలిమెలవద్ద డామ్ నిర్మాణానికి అంగీకరించింది. దీనికి ప్రతిగా ఒరిస్సా మన రాష్ట్రానికి కొన్ని సౌకర్యాలను కలుగజేసింది. బలిమెల డామ్ నిర్మాణం, నిర్వహణ, వ్యయం బాధ్యతలను, రిజర్వాయర్ నీటిని ఉభయ రాష్ట్రాలు సమానంగా పంచుకొంటాయి వ్యయంలో మన వాటాను కూడా ముందు పెట్టుబడి పెట్టి, ఒరిస్సా ప్రభుత్వమే భరిస్తుంది. బలిమెలవద్ద ఎవరి విద్యుదుత్పాదక కేంద్రాలను వారు నిర్మించుకొంటారు.

ఇదిగాక, గుంటివాడవద్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ఆనకట్టను నిర్మిస్తుంది. దీని కయ్యే ఖర్చును (ఆరు కోట్లు) అంతా తానే భరిస్తుంది. ఇక్కడ ఒక విద్యుదుత్పాదక కేంద్రాన్ని కూడా నిర్మించుకొంటుంది.

బలిమెల విద్యుత్కేంద్రం నుంచి 30 వేల కిలోవాట్లు, గుంటివాడ విద్యుత్కేంద్రం నుంచి అటా ఇరవై వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఆంధ్రకు లభిస్తుంది. దిగువ సీలేరు ప్రాజెక్టు నిర్మించబడినప్పుడు మనం మరొక రెండులక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి పూర్తిగా లభించగల దన్నమాట.

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి కొరత కారణంగా, ఉన్న పరిశ్రమలు దెబ్బతినడం, కొత్త పరిశ్రమలు వెనుకపట్టడం జరుగుతున్నది. సీలేరు విద్యుచ్ఛక్తి పూర్తిగా లభ్యమైననాడు ఈ కొరత చాలవరకు తీరిపోగలదు.

డామ్ నిర్మాణ స్థలంపై వచ్చిన పేచీ ఈ విధంగా ఉభయులకు ఆమోదయోగ్యంగా పరిష్కారం కావడం హర్షించదగినది. జాతీయ సమైక్యం దృష్ట్యా కూడా ఈ వివాద పరిష్కారం సంతోషించదగిన విషయం. ఇందుకు ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులను అభినందిస్తున్నాము.

కాగలదు. ఈ ప్రాజెక్టు ఏ యే దశలలో ఎలా నిర్మాణం కావలసింది ఒప్పందంలో నిర్వచింపబడింది. దాని ప్రకారం 1964 డిసెంబరునాటికి అది పూర్తి అయి, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది.

గుంటివాడ ఆనకట్టకు సూచించినట్టుగా, బలిమెల డామ్ నిర్మాణానికి దశలవారీగా కార్యక్రమాన్ని ఒప్పందంలో సూచించలేదు. బలిమెల డామ్‌ను 1,400 అడుగుల ఎత్తు వరకు నిర్మించినప్పుడు గాని గుంటివాడ ప్రాజెక్టును అనుకొన్న మేరకు నిర్మించడానికి వీలు లేదు. అంతవరకు మనకు గుంటివాడ విద్యుత్కేంద్రం నుంచి రావలసినంత విద్యుచ్ఛక్తి రాకపోవచ్చు.

అయితే, బలిమెల డామ్‌ను ఉభయ ప్రభుత్వాలు సమష్టిగా నిర్మించుకొంటున్నవి కనుక, దాని నిర్మాణాన్ని ఒరిస్సా ప్రభుత్వం వృథాగా ఆలస్యం చేస్తుందని భావించడానికి ఆస్కారం లేదు. కేవలం మనకు నష్టం కలిగించాలనే ఉద్దేశంతో ఆలస్యం చేస్తే, దానివల్ల ఒరిస్సాకు కూడా నష్టమే జరుగుతుంది. బలిమెల వద్ద డామ్ మరొక నాలుగేళ్ళలో పూర్తి కావచ్చునని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రకటించారు. అంటే, 1966 నాటికి మనకు ఎగువసీలేరునుంచి రావలసిన లక్ష యాభై వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి పూర్తిగా లభించగల దన్నమాట.

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి కొరత కారణంగా, ఉన్న పరిశ్రమలు దెబ్బతినడం, కొత్త పరిశ్రమలు వెనుకపట్టడం జరుగుతున్నది. సీలేరు విద్యుచ్ఛక్తి పూర్తిగా లభ్యమైననాడు ఈ కొరత చాలవరకు తీరిపోగలదు.

డామ్ నిర్మాణ స్థలంపై వచ్చిన పేచీ ఈ విధంగా ఉభయులకు ఆమోదయోగ్యంగా పరిష్కారం కావడం హర్షించదగినది. జాతీయ సమైక్యం దృష్ట్యా కూడా ఈ వివాద పరిష్కారం సంతోషించదగిన విషయం. ఇందుకు ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులను అభినందిస్తున్నాము.



ఎగువసీలేరు ఒడంబడికపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ ఈ నెల నాలుగవ తేదీన హైదరాబాదులో సంతకాలు పెట్టినప్పటి చిత్రం

బెర్లిన్ సంఘటనలు

తమ బాధ్యతలను పాశ్చాత్య రాజ్యాలు విస్మరిస్తున్నట్టు రష్యా ఆరోపణ

లండన్, సెప్టెంబర్ 6—

బెర్లిన్‌లో ఈ మధ్య జరిగిన సంఘటనలకు తమ బాధ్యత లేకుండా చేసుకొనడానికి పశ్చిమరాజ్యాలు ప్రయత్నిస్తున్నాయని సోవియెట్ యూనియన్ విమర్శించింది.

తూర్పు జర్మనీ కాంక్రీటుకంచెను కాల్చివేయడాన్ని విమర్శిస్తూ బ్రిటన్ ఆగస్టు 24 వ తేదీన వ్రాసిన లేఖకు సమాధానంగా రష్యా పంపిన జవాబులో ఈ విధంగా విమర్శించడం జరిగిందని మాస్కో రేడియో నిన్న తెలియజేసింది.

ఫాసిస్టు శక్తులను అణచివేయడానికి పశ్చిమ రాజ్యాలు తగిన చర్యలు తీసుకొనలేక పోయాయని, ఆక్రమిత రాజ్యాలు ఫెడరల్ జర్మనీనుంచి పశ్చిమ బెర్లిన్‌కు అన్ని రకాల రాజకీయ వేత్తలను, విద్రోహ శక్తులను తీసుకొని వెళ్ళడానికి తమ విమానాలు వినియోగపడనిస్తున్నాయని రష్యా విమర్శించింది.

తూర్పు జర్మనీ సరిహద్దు గస్తీ సైనికులు మరణించడానికి అమెరికా, బ్రిటన్, ఫ్రెంచి అధికారులు బాధ్యులని ఆ లేఖలో ఆరోపించడం జరిగింది.

తూర్పు జర్మనీ గగన పరిధిలోకి పశ్చిమ జర్మనీ సైనిక విమానం చొచ్చుకొని రావడానికి ఈ మూడు రాజ్యాలు కారణమని కూడా సోవియెట్ యూనియన్ ఆరోపించింది

గ్రామీణ రైలు మార్గాలలో విధ్వంసకర్యలు జరగడానికి పశ్చిమ బెర్లిన్‌లోని మూడు పాశ్చాత్య రాజ్యాల అధికారులు కారణమని, దీనివల్ల బయట ప్రపంచంలో పశ్చిమ బెర్లిన్‌కు వున్న సంబంధాలు దెబ్బతింటాయని వారికి తెలుసునని ఆలేఖలో పేర్కొన్నారు.

పశ్చిమ బెర్లిన్ గూఢచారుల కేంద్రంగా వుందని పునరారోపిస్తూ, పశ్చిమ బెర్లిన్, ఫెడరల్ జర్మనీలలో సంఘటనలు. హిట్లర్ దురాక్రమణకు సన్నద్ధమౌతున్నప్పుడు జరిగిన వాటి పంథాలో వున్నాయని విమర్శించారు.

బెర్లిన్‌లో సరిహద్దు కేవలం రెండు దేశాల మధ్య సరిహద్దే కాదని, పశ్చిమ బెర్లిన్‌తో ఏర్పాటై వున్న "నాటో" స్థావరానికి వ్యతిరేకంగా ఈ ఏర్పాటైన రక్షిత సరిహద్దని రష్యా ఉద్ఘాటించింది.

అమెరికా, బ్రిటన్, ఫ్రెంచి ప్రభుత్వాలు మానవ హక్కులను పరిరక్షించడానికి కంకణం కట్టుకొన్నట్టు వ్యవహరిస్తున్నాయని, వారు నిజంగా మానవత్వంతో వ్యవహరించ దలచుకొంటే, పశ్చిమ జర్మనీ జైళ్ళలో వున్న వేలాది ఫాసిస్టు వ్యతిరేకుల విడుదలకు ప్రయత్నించాలని సోవియెట్ యూనియన్ పేర్కొంది.

జర్మన్ శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకొని, దాని ప్రాతిపదికగా పశ్చిమ బెర్లిన్‌లో మామూలు పరిస్థితులను నెలకొల్పడం ఇప్పుడు చేయవలసిన పని అని, ఈ శాంతి ఒడంబడిక ప్రాతిపదికగా అమెరికా, బ్రిటన్, ఫ్రెంచి ప్రభుత్వాలతో ఒప్పందాన్ని కుదుర్చుకొనడానికి తాను సిద్ధంగా వున్నానని రష్యా ప్రకటించింది.

స్కూటర్ల ధర తగ్గింపు సమస్య

ఉత్పత్తిని హెచ్చించాలని శ్రీ సుబ్రహ్మణ్యం సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6— స్కూటర్లను ఎక్కువగా ఉత్పత్తి చేయడంద్వారా వాటి ధరను తగ్గించే సమస్యను పరిష్కరించడానికి వీలు వున్నదని భారీపరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోకసభలో చెప్పారు.

స్కూటర్ల ఉత్పత్తి వ్యయంలోను, అమ్మకం ధరలలోను అంత వ్యత్యాసం కన్పించడంలేదని ఆయన అన్నారు.

స్కూటర్ల ధరలను 1500 రూపాయలకు తగ్గించాలని లేని పక్షంలో వాటి ఉత్పత్తిని నిలిపి వేయగలమని శ్రీ టి. టి. కృష్ణమాచారి చేసిన ప్రకటనకు మీప్రకటనకు ఏదైనా సమన్వయం ఉన్నదాఅని శ్రీ హెచ్. సి. మాథుర్ అడుగగా తప్పకుండా సమన్వయం వుందని, వినంస్కూటర్లు ధరలను తగ్గించాలంటే వాటి ఉత్పత్తి మాత్రం పెంగాలని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

గౌహతి యూనివర్శిటీ వైస్-చాన్సలర్‌గా బారాపాణీలోని యూనియన్ క్రిస్టియన్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్. జె. ఛేలర్‌ను నియమించినట్టు షిల్లాంగ్‌వార్త.

'బృహత్తర పంజాబ్' నిర్మాణం ప్రతిపాదన

కాంగ్రెసు అధిష్ఠాన వర్గం ప్రతినిధి వ్యాఖ్య

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6— పంజాబ్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, జమ్ము-కాశ్మీర్‌లతో బృహత్తరరాష్ట్రాన్ని నిర్మించాలని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్ చేసిన ప్రతిపాదనపై కాంగ్రెసు అధిష్ఠానవర్గం ప్రతినిధి ఒకరు నేడు వ్యాఖ్యానిస్తూ, పరస్పర అవగాహన ద్వారా అట్టి బృహత్తర రాష్ట్రాన్ని నిర్మించడం మహత్తర విజయం కాగలదని తెలిపారు.

ఈ విషయమై ఇంతవరకు ఎట్టి చర్యను తీసికొనలేదని, ఈ ప్రతిపాదనను దానికి సంబంధించిన రాష్ట్రాలు ముందుగా పరిశీలించడం అవసరమని ఆయన అన్నారు.

అట్టి విలీనీకరణకు ఆ రాష్ట్రాలు అంగీకరించిన పక్షంలో సమైక్య సాధనకు ఆదర్శప్రాయం కాగలదని ఆయన తెలిపారు.

ప్రధాని నెహ్రూతో నేపాల్ విదేశాంగ మంత్రి చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 — నేపాల్ విదేశాంగ మంత్రి శ్రీ ఋషీకేష్ షా నేడు ప్రధాని నెహ్రూను కలుసుకొని ఒక గంట పాటు చర్చలు జరిపారు.

ఈ చర్చలు జరిగినప్పుడు విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్, నేపాల్ దౌత్య ప్రతినిధి శ్రీ యు. డి. భట్‌లు కూడా వున్నారు.

శ్రీ షా ఇక్కడ వారం రోజులు వున్నప్పుడు ఇండో - నేపాల్ సంబంధాల వివిధ అంశాలపై ఇతర కేంద్ర ప్రభుత్వ నాయకులతో కూడా చర్చలు జరుపుతారు.

నేపాల్ విదేశాంగ మంత్రి శ్రీ షా ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6—నేపాల్ విదేశాంగ మంత్రి శ్రీ ఋషీకేష్ షా నేడు ఇక్కడికివచ్చారు. ఆయన భారత రాజధానిలో ఒక వారం రోజులు వుంటారు.

శ్రీ షా రేపు ప్రధాని నెహ్రూతో చర్చలు జరుపుతారు. ఆయన ఇక్కడి నుంచి బయలుదేరి న్యూయార్క్ వెళ్ళేముందు ఇతర కేంద్ర మంత్రులతో కూడా చర్చలు జరుపుతారు.

శ్రీ విద్యాలంకార్ మృతికి లోకసభ సంతాపం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6—ఇటీవల హైదరాబాదులో మరణించిన లోకసభ మాజీ సభ్యుడు శ్రీ వినాయకరావు విద్యాలంకార్ మృతికి సంతాప సూచకంగా లోకసభలో సభ్యులు నేడు ఒక నిముషంసేపు మౌనం పాటించారు.

టీకా-టిప్పణి

ఉపాధ్యాయులు

"బ్రతకలేక బడి పంతులు" అనే సామెత తెలుగునాట ప్రసిద్ధమైనది. ఈ సామెత నేటికీ వర్తిస్తూనే వున్నది. ఏ ఉద్యోగమూ దొరక్కపోతే బడి పంతులుగానో, పిల్లలకు ట్యూషనులు చెప్పుకునో జీవికి గడుపుకొనడం నాటికీ నేటికీ అనవాయితీగా వుంటున్నది.

రాష్ట్రపతి రాధాకృష్ణన్ జన్మదిన సంరంభంగా నిన్న దేశమంతటా ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. ఉపాధ్యాయుల సంక్షేమ నిమిత్తం పెద్ద నిధిని ప్రోగు చేయడం ఈ ఉత్సవోత్సవం యొక్క ప్రభుత్వాలు అయిదు లక్షల రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వాలు ఇరవై అయిదేసి వేల రూపాయలు విరాళంగా ఇచ్చాయి. రాష్ట్రపతి స్వయంగా పెట్టుబడి కోట్లు రూపాయ లిచ్చారు. మొత్తం అయిదు కోట్లు ప్రోగు చేయాలని సంకల్పం.

ఇది హర్షించదగిన నిర్ణయమే. ఏడాది కొక సారైనా ఉపాధ్యాయ వృత్తులోనివారి వంక ప్రజల దృష్టిని ఆకర్షించడానికి ఈ దినోత్సవం ఉపకరించ గలదు.

అయితే, ఇంతటితో మన బాధ్యత, ప్రభుత్వాల బాధ్యత తీరినట్టేనా? అన్ని వృత్తులలోకి దీనాతిదీనమైన వృత్తి ఉపాధ్యాయులదేనేమో. సంఘంలో ఉపాధ్యాయులు నిర్వహించే పాత్రనుబట్టి ఆ వృత్తికి అత్యధిక ప్రాధాన్యం, గౌరవం న్యాయంగా లభించవలి. కాని, అలా లభిస్తున్నదా? ఉపాధ్యాయులకు సరియైన జీతాలు లభించకపోవడమే కాక, అవి కూడా నెల నెలా సమర్పి సందర్భాన్ని బట్టి వారి బాధితుల గతులను సరిదిద్దగానికి యత్నిస్తుంటారు. వారిపట్ల గౌరవాన్ని ఎన్ని విధాలుగా ప్రకటిస్తే సూర్యం పం ప్రయోజనం?

నేరాల నిరోధం

రాత్రిపూట రోడ్లుమీద ఒంటరిగా పోతున్న అడవారిపై బడి దోచుకొనడం. మానభంగం చేయడం మొదలైన నేరాలకు అలవాటు పడిన పాత నేరస్థులను పట్టుకొనవానికి న్యూయార్క్ పోలీసులు ఒక కొత్త పద్ధతి అవలంబిస్తున్నారట. కాస్త అందంగా, నాజూకుగా వున్న పోలీసులు ఆడ వేషం వేసుకుని రాత్రిళ్ళు బజారులలో ఒంటరిగా తిరుగుతారు. చేతి సంచిలో కొంత డబ్బు దస్తులలో రివాల్వరు వుంటాయి. ఒంటరిగా వున్నదిగదా అని దుండగీడులు దాడి చేస్తే శ్రీ వేషంలో వున్న పోలీసు వెంటనే రివాల్వరు తీసి వారిని అరెస్టు చేయడం జరుగుతుంది.

ఈ విధంగా ఈ పద్ధతి ప్రవేశపెట్టిన మొదటి మూడు రోజులలో 23 మందినివారు అరెస్టుచేశారట. ముగ్గురు ఆడ నేరస్థులను కూడా అరెస్టు చేశారట. తీరా చూస్తే వారు తమవలెనే స్త్రీ వేషధారులైన పాత దొంగలు!

ఒకొక్కసారి పోలీసులు మామూలు దుస్తులలోనే త్రాగుబోతులుగా నటిస్తూ కూడా పనిచేస్తారట. ఈ విధంగా కూడా వారు కొందరు నేరగాండ్రను పట్టుకున్నారట దీనివల్ల ఎవరు నిజంగా పోలీసులో, స్త్రీలో, త్రాగుబోతులో తెలియక నేరస్థులకు బెదురు పుట్టినదట.

ఈ పద్ధతి బాగానే వున్నది. మన పోలీసు శాఖకూడా పెద్ద నగరాలలో దీన్ని అనుసరిస్తే బావుంటుందేమో.

కిందటి ఆదివారంనాడు అప్పర్ నార్లోని వైట్ చాపెలయందు జరిగిన నాణ్యత ప్రదర్శన గురించి సమగ్రమైన దర్యాప్తు జరిపించగలమని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ హామీ ఇచ్చారు.

రాజధానిలో

హైదరాబాద్, సెప్టెంబర్ 6—ఇక్కడ ఉస్మాన్ సాహెబ్‌దాన్‌లో ఈ నెల 2 వ తేదీన జరిగిన మున్సిపల్ ఉద్యోగుల సమావేశంలో, మున్సిపల్ సహకార్ యూనియన్ మున్సిపల్ మజ్దూర్ సభల పిలిపిం జరిగింది.

ఈ రెండు సంఘాల విలీనీకరణలో ఏర్పడినకొత్త యూనియన్‌కు ఈ క్రింది వారు కార్యనిర్వాహక వర్గంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులు: శ్రీ వాసుదేవనాయక్ (రాష్ట్ర అసెంబ్లీ డెప్యూటీ స్పీకర్) నిర్వాహక అధ్యక్షుడు: శ్రీ. టి. గోవిందసింగ్. ఉపాధ్యక్షులు: శ్రీ యుతులు అమరనాథ్ చిర్మన్, మీర్జా అన్వర్ బేగ్, మహమద్ యూనస్, ప్రధాన కార్యదర్శి: శ్రీ నర్సింగ్ షరీఫ్. కోశాధికారి: శ్రీ జి. అరుణ్ కుమార్, కార్యదర్శులు శ్రీ యుతులు కె రాజయ్య, షకీముద్దీన్, శాకల్‌సింగ్, ఎ వి రసూల్.

* * *

గతనెలలో ఇక్కడ ఆర్. టి. సి. కండక్టర్ల ఇంటర్యూకువచ్చి దొంగ హయ్యర్ సెకండరీ సర్టిఫికెట్లు చూపినందుకు 14 మందిని పోలీసులు అరెస్టు చేసి, కేసు దర్యాప్తు సాగుతున్న సందర్భంలో ఈ నెల ఒకటవ తేదీన నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టుచేశారు.

పోలీసులు ఈ దొంగసర్టిఫికెట్ల కేసు విషయమై దర్యాప్తుసాగించి, ఈ సర్టిఫికెట్లను ఇస్తున్న ముఠానాయకుల నలుగురిని ఈ నెల ఒకటవతేదీన అరెస్టుచేశారు. వారివద్ద కొన్ని దొంగసర్టిఫికెట్లు, పోర్టరీ సర్టిఫికెట్లతో పాటు ఉపయోగించిన ఒపాయనిన వస్తువులనుకూడా పోలీసులు స్వాధీనం చేసికున్నట్లు తెలుస్తున్నది. ఈ సందర్భంలో మరి ముగ్గురు వ్యక్తుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ శ్రీ ఆర్. వి. సుబ్బారావు, ఇన్‌స్పెక్టర్ శ్రీ అల్‌తాఫ్ అహమదుల అధ్యక్షతన దర్యాప్తు సాగుతున్నది.

* * *

ఇండ్లవాలాలు బద్దలు కొట్టి అనే దూస్లా దొంగతనాలు చేసి, దొరక కుండ వున్న ఇమాన్యుల్ అనే గజదొంగను ఇక్కడి పోలీసులు మొన్న అరెస్టు చేశారు.

ఇమాన్యుల్, ఆంజాని అనే మరొక వ్యక్తితో కలసి హైదరాబాద్, విజయవాడల మధ్య అనేక సార్లు దొంగతనాలు సాగించినట్టు తెలుస్తున్నది.

ఆంజాని కోసమై పోలీసులు గాలిస్తున్నారు.

ఇండియాలో తయారవుతున్న గడియారాలు

బాగా పనిచేస్తున్నట్టు మంత్రి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6—హిందుస్థాన్ యంత్ర పరికరాల కర్మాగారంలో తయారు చేస్తున్న గడియారాలు పనిచేసే తీరుపై ఇంతవరకు ఎటువంటి ఫిర్యాదు రాలేదని భారీ పరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోకసభలో చెప్పారు.

శ్రీమతి యశోదారెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ ఈ గడియారాలకు డిమాండ్ బాగా పెరిగినదని, ఆయన అన్నారు.

ఇంతవరకు 18,300 గడియారాలను అమ్మటం జరిగినదని ఆయన తెలియజేశారు.

రామన్నపేటలో విద్యుచ్ఛక్తి విస్తరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 6—నల్లగొండ జిల్లా రామన్నపేట గ్రామంలో మూడు వ్యవసాయ పథకాలకు, ఒక పారిశ్రామికసంస్థకు ఒక గృహానికి విద్యుచ్ఛక్తి సరఫరా నిమిత్తం, విద్యుచ్ఛక్తి బోర్డు చీఫ్ ఇంజనీరు 19,770 రూపాయలను మంజూరు చేశారు.

శ్రీ సంజీవరెడ్డి పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, సెప్టెంబర్ 6— ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఈ నెల పదవ తేదీ ఉదయం ఇక్కడ విమానంలో బయలుదేరి బెంగుళూరు వెళ్ళి, అక్కడనుంచి కోయంబత్తూరు, కొచ్చిన్ వెళతారు.

పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ

కొన్ని ముఖ్య సమస్యల పరిశీలనకై కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5— ఇక్కడ సెప్టెంబర్ 7 వ తేదీన సమావేశం కానున్న పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ కార్యవర్గం తన సమావేశములలో గందరగోళాన్ని సృష్టించడానికి కొన్ని రాజకీయ వర్గాలు చేస్తున్న ప్రయత్నాల గురించి పరిశీలించగలదని తెలుస్తున్నది. ఈ సమస్యను పరిశీలించాలని శ్రీ ఇంద్ర మల్‌హోత్రా కోరారు.

శ్రీ మహావీరత్యాగి చేసిన కొన్ని ప్రతిపాదనల ప్రాతిపదికపై ప్రధాన ఆర్థిక సమస్యల గురించికూడా పార్టీ కార్యవర్గం చర్చిస్తుందని భావిస్తున్నారు.

పార్లమెంట్ ప్రస్తుత సమావేశం చివరి రోజున— అంటే సెప్టెంబర్ 7వ తేదీన కాంగ్రెసుపార్టీ సర్వసభ్య సమావేశం జరుగుతుంది.

భద్రతా దళాల దాడులలో నాగ విద్రోహి మృతి

షిల్లాంగ్, సెప్టెంబర్ 6—ఆగస్టు 31 వ తేదీలో ముగిసిన వారంలోజులలో భద్రతా దళాలు జరిపిన దాడులలో ఒక నాగ విద్రోహి మృతి చెందాడని, మరి తొమ్మిదిమంది లొంగిపోయారని, 21 మంది అరెస్టయినారని నిన్న ఇక్కడకు తెలియచేశారు.

అనేక చోట్లవున్న నాగ విద్రోహులకే ద్రాలను కూడా భద్రతా దళాలు నాశనం చేసి పైపులైన్లు మొదలైన పరికరాలను స్వాధీనం చేసుకొన్నవని తెలుస్తున్నది.

దినవాక్యం

ఆంధ్ర ప్రాంతంలో సంక్షేమశాఖ నిర్వహణ

అగస్టు 29 వ తేదీన గౌరవనీయులైన దేవాదాయ ధర్మాదాయ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి గొల్లపూడిలో సంక్షేమ శాఖ నిర్వహించాల్సిన పద్ధతి, ఆశాఖ విధులను గురించి ప్రశంస నీయంగా మాట్లాడారు. ఈ శాఖలోని అధికారులు హరిజన, ఇతర వెనుకబడిన తరగతులకు చెందినవారుగా ఉండాలని కూడా వాక్రుచ్చారు.

పూర్వం మద్రాసు రాష్ట్రంలో హరిజన సంక్షేమ శాఖగా మాత్రమే పనిచేసిన శాఖను ఆంధ్ర ప్రభుత్వంవారు సాంఘిక సంక్షేమ శాఖగా మార్చి, ఆశాఖ లక్ష్యాలకు విశాల ప్రాతిపదిక నేర్పరచారు. సాంఘిక సంక్షేమ శాఖ హరిజనుల, తదితర వెనుకబడిన జాతుల పురోభివృద్ధి కోసం పాటుబడుతుండడం, అందుకు మన ప్రభుత్వం వారు పెద్దమొత్తాలను వెచ్చించడం జగమెరిగిన విషయమే.

ఈ శాఖ ఆధ్వర్యంలో అనేకవసతి గృహాలు, ప్రాథమిక పాఠశాలలు, మాధ్యమిక పాఠశాలలు, కృష్ణా జిల్లాలో ఒక హయ్యర్ సెకండరీ పాఠశాల, మరొక ఉన్నత పాఠశాల నిర్వహింప బడుతున్నవి. ఈ పాఠశాలలన్నింటిలోను హరిజన, ఇతర వెనుకబడిన జాతుల విద్యార్థులు సమాన సంఖ్యలోనే ఉన్నారు. అట్టి ఉన్నత పాఠశాలలో హెడ్ మాస్టరు, మొదటి అసిస్టెంటులు హరిజనులు మాత్రమే ఉండవలసి వెనుకటి మద్రాసు ప్రభుత్వం 1949 లో జారీ చేసిన మెమో ఇంకనూ అమలులో ఉండడం నేటి సంక్షేమ శాఖ లక్ష్యాలను పూర్తిగా ప్రతిబింబించడం లేదు.

పైగా అప్పుడు ఆంధ్రదేశంలో ఆశాఖ క్రింద ఒక హైస్కూలు మాత్రమే ఉండేది. ఇప్పుడు ఆ సంఖ్య పెరిగింది. వెనుకబడిన తరగతుల సంక్షేమంకూడ నిర్వహిస్తున్నశాఖలో, వారికికూడా తగిన ప్రాతినిధ్య ముండడం అభిలషించాల్సిన విషయం. వెనుక ఒక పత్రికలో కమ్యూనల్ జి. వో. లను అమలుజరిపిన మొట్టమొదటి శాఖ సంక్షేమశాఖయని ప్రచురింపబడింది. అదే జి. వో. లను హైస్కూళ్ళలోకూడ అమలు జరిపి, వెనుకబడిన జాతుల అభ్యర్థులను ఎందుకు నియమించలేదో తెలియదు.

కనుక, ఆ కమ్యూనల్ జి. వో. లను దళితజనుల ఉద్ధరణకోసం మేర్పడిన సంక్షేమశాఖ హైస్కూళ్ళలో అమలుజరిపి పక్షు ఆసిస్టెంటు, హెడ్ మాస్టరు ఉద్యోగాలకు అర్హమైన ఇతర వెనుకబడిన తరగతుల అభ్యర్థులనుకూడా నియమించడానికి ప్రభుత్వంవారు పూనుకుంటారని ఆశిస్తున్నాను.

యు. వి. రాఘవయ్య
బాపట్ల.

* * *

డ్రాయింగు పరీక్షలు

ప్రభుత్వంవారు నిర్వహిస్తున్న డ్రాయింగు గ్రేడు II పరీక్షలు ఏప్రిల్ మాసంలో జరుగవలసి వున్నవి. ఇంతవరకు పరీక్షలను జరుపలేదు ఇన్నినెలలు ఆలస్యం చేయుటచే విద్యార్థులు చాల బాధపడుతున్నారు. కాన ప్రభుత్వంవారు పరీక్షల తేదీని నిర్ణయించి, మెయిలీ విద్యార్థులకు తెలియజేయవలెను.

బట్టు హరిబాబు,
కార్యదర్శి, చిత్రకళా సమితి, రేపల్లె,
గుంటూరు జిల్లా.

విజయవాడ అభివృద్ధికి "మాస్టరు ప్లాను" అవశ్యకత

విజయవాడ అభివృద్ధికి ప్రభుత్వంవారు మాస్టరు ప్లాను అమలుజరపడం, టవున్ ప్లానింగు ట్రస్టును స్థాపించడం, విజయవాడను విజయవాడ జిల్లా చేయడం, విస్తీర్ణం, ఆదాయం జనాభాలో పట్టణ ప్రాముఖ్యాన్ని గుర్తించి ప్రభుత్వంవారు విజయవాడను మునిసిపల్ కార్పొరేషన్‌చేయడం చాలా అవసరం. పై విషయాలను ప్రభుత్వం నెరవేర్చే పక్షంలో విజయవాడ బాగా అభివృద్ధిలోనికి రాగలదనడంలో సంశయంలేదు. విజయవాడ నుంచి నాలుగు దినపత్రికలు వెలువడుతున్నాయి. ఇందుకు పత్రికలవారు కూడా కృషిచేయడం, సంపాదకీయాలలో వ్రాయడం చాలా అవసరం.

చల్లపల్లి రంగారావు.
విజయవాడ.

* * *

మెదక్ వెల్దుర్తి రోడ్డు దుస్థితి

మెదక్‌నుంచి వెల్దుర్తి మీదుగా హైదరాబాద్, నాగపూర్ రోడ్డువరకు 30 సంవత్సరాల క్రిందట ఒక రోడ్డు వేశారు. కావి ఆరోడ్డు 12 మైళ్ళు వరకే వేసి ఆపివేశారు. మొత్తం రోడ్డు పొడవు 20 మైళ్ళుంటుంది కాని ప్రస్తుతం వేసినటువంటి 12 మైళ్ళ రోడ్డు పూర్తిగా శిథిలావస్థలో వున్నది. ప్రతిసంవత్సరం పరిషత్తువారు రెండుమైళ్ళు, ఒక్కమైలు మరమత్తులు మంజూరు చేస్తారు. ఈ సంవత్సరం రెండు మైళ్ళు మంజూరు చేస్తే పోయిన సంవత్సరం బాగుచేసిన రోడ్డు కాస్త చెడిపోయింది.

ఈ విధంగా పరిషత్తువారికి యీరోడ్డును పూర్తిగా బాగుచేయించడానికి శక్తిలేదు. పైగా ప్రతిసంవత్సరం 2 మైళ్ళు ఒక్కమైలుకు యిచ్చే మంజూరు డబ్బు వృథాపోతున్నది. దీనివల్ల యీరోడ్డుకు ఏమాత్రం లాభంకలుగుటలేదు. ఈరోడ్డును ఆక్రమించుకున్న గ్రామాలు సుమారువందవరకు గలవు. జనసంఖ్య లక్ష వరకు వుంటుంది.

కావున ప్రజల ప్రయాణ సౌకర్యాలను వృద్ధిచేయడానికి రోడ్డును పూర్తిగా ప్రభుత్వపరం చేసి, పి. డబ్ల్యు. డి. ద్వారా తగిన మంజూరు లభింపజేసి, దీనిని బస్సు రూటుగా మార్చగలరని కోరుతున్నాను.

డి. నారాయణరెడ్డి,
బండా పోసన్‌పల్లి, మెదక్.

* * *

విజయవాడ పారిశుద్ధ్యం

ఆంధ్రప్రదేశ్‌కు సదిబొట్టువంటి, అనధికార రాజధానిగా వ్యవహరింపబడుతున్న విజయవాడ గొప్ప రైల్వే కూడలి, వ్యాపార దృష్ట్యా ప్రతిదినం ఇతర

సారథీవారి "ఆత్మబంధువు"లో పద్మనాభం, కన్నాంబ

తెలుగు చిత్రవార్తలు

శ్రీసారథీ స్టూడియోస్ వారి "ఆత్మబంధువు" సెన్సారు కూడా పూర్తిచేసుకొని విడుదలకు సిద్ధంగా వున్నది. అక్టోబర్ నెలలో ఆంధ్ర ప్రదేశ్ అంతటా విడుదల కాబోతున్నది.

ఈ చిత్రంలో ఎన్. టి. రామారావు, సావిత్రి, రంగారావు, కన్నాంబ, రేలంగి, గిరిజ, సూర్యకాంతం, పద్మనాభం, శారద, వల్లం నరసింహారావు, మొదలగు వారంతా నటించారు. పి రామకృష్ణ యీ చిత్రానికి దర్శకత్వం వహించారు. సంగీతం మహాదేవన్ సమకూర్చారు.

ఆపదలో ఆదుకునే వాడే నిజమైన ఆత్మబంధువు. ఆత్మబంధువులలో బాంధవ్యము పెడితే విందు-పెట్టకపోతే బంద్.

కన్నబిడ్డల సంబంధం కూడా కేవలం ఋణానుబంధమే. కాని ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి, నోట్లో నాలికలా మెసలే స్నేహితుడై, చుట్టమై, సేవకుడై సంచరించే "ఆత్మబంధువు" అరుదుగా లభిస్తాడు.

రావుబహద్దూర్ చంద్రశేఖరం గారింట్లో రంగడు అలాంటి ఆత్మబంధువే. ఎవరా ఆత్మబంధువు?

హృదయాలను కదలించే దృశ్యాలు, కంటతడి పెట్టించే సన్నివేశాలు, కడుపుబ్బ నవ్వించే హాస్యంతో నిండిన ఈ చిత్రాన్ని శ్రీ నవయుగ పిలిమ్స్ వారు విడుదల చేస్తున్నారు.

"కుల గోత్రాలు" సినిమా నవల

ప్రస్తుతం విశాలాంధ్రలో విజయవంతంగా నడుస్తున్న ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌వారి "కుల గోత్రాలు" చిత్రంలోని మాటలను, పాటలను పొందుపరచి శ్రీ రావి కొండలరావు వెండితెర నవలగా రూపొందించారు.

మచ్చటయిన ముఖ చిత్రంతో, లోపల "రేఖా" చిత్రాలతో 176 పేజీలు గల ఈ నవల మా కార్యాలయానికి చేరింది. దాని వెల 75 నయా పైసలు, ప్రతులకు మధు బుక్స్, మొగల్‌రాజపురం, విజయవాడ-2.

నాబానీ విజయాలు పునః ప్రారంభం

ఇటీవల కొంతకాలంపాటు మూసివేయబడిన వాహినీ, విజయా స్టూడియోలు ఈ నెల 1వ తేదీనుంచి తిరిగి పని చేస్తున్నాయి.

కృష్ణకుమారి గృహ ప్రవేశం

నటి కృష్ణకుమారి నుంగంబాక్కంలో నిర్మించిన భవనంలో గృహప్రవేశం జరిపి- 29వ తేదీన అతిథ్యం ఇచ్చింది. చిత్ర పరిశ్రమలోని నిర్మాతలు, దర్శకులు, నటీనటులు అనేకులు వచ్చారు.

ఈ నెలలో "నువ్వా-నేనా?"

ఇటీవల సెన్సారు కాబడిన 'నువ్వా-నేనా' చిత్రం ఈ నెలలో విడుదల కానున్నది. దేవిక, కన్నాంబ, రాజశ్రీ, బాలాసుమారి, రాధాకుమారి, కాంతారావు, రాజనాల, పేకేటి, బాలకృష్ణ మున్నగువారు నటించిన ఈ చిత్ర దర్శకుడు ఆమంచర్ల శేషగిరిరావు. సంగీతం: కె. వి. మహాదేవన్, ఛాయ: బాగిర్థార్, రచన: ఆరుద్ర. నిర్మాతలు: భావనారాయణ, బాలకృష్ణరాజా, పూర్ణా వారు ఈ చిత్రాన్ని విడుదల చేస్తారు.

ఈ నెలలోనే "సిరిసంపదలు"

పద్మశ్రీ వారి "సిరిసంపదలు" కూడా ఈ నెలలోనే విజయవారి ద్వారా విడుదలవుతుంది. నాగేశ్వరరావు, సావిత్రి, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, గిరిజ, వసంతి మున్నగువారు నటించిన ఈ చిత్ర దర్శకుడు పి. పుల్లయ్య. సంగీతం: వేణు, రచన: సినీ వెట్టి. స్టూడియో: విజయ.

కొత్త చిత్రాలు

ఈ నెల, వచ్చే నెలలో చాలా కొత్త చిత్రాలు ప్రారంభింపబడగలవని. పిక్చర్ కోటా వారికి అత్యంతాగలగడమే దీనికి కారణమని తెలుస్తున్నది.

మధుజల్

[illegible] ప్రొడక్షన్స్‌వారి "మధుజల్" లో సాహిర్ లూధియాన్వీ పాటలు ఒక ప్రత్యేకాకర్షణ అని అనుకొంటున్నారు.

హిందీ వార్తలు

"ఆషిక్" చిత్రాన్ని తీసిన రూబెన్ దూబే ప్రొడక్షన్స్‌వారు "అబ్దుల్లా దీవానా" అనే కొత్త చిత్రాన్ని నిర్మించడానికి సంకల్పించారు. ఆరేబియన్ నైట్స్ కథలు ఆధారంగా విశ్వమిత్ర ఆదిల్ కథ వ్రాస్తున్న ఈ చిత్రాన్ని శ్రీదర్ డైరెక్ట్ చేస్తారు.

వచ్చే నెలలో సెట్స్ మీదకు వెళ్ళనున్న ఈ చిత్రానికి శంకర్-జైకిషన్‌లు సంగీతాన్ని సమకూర్చుతారు.

కహీ దీప్ జలే, కహీ దిల్

అలోక్‌చిత్రావారు తీస్తున్న "కహీ దీప్ జలే, కహీదిల్" చిత్రంలోని కొన్ని ఘట్టాలను ఇటీవల సెంట్రల్ స్టుడియోస్‌లో చిత్రీకరించారు.

శశికపూర్, నందా, ధర్మేంద్ర, ఆషూలు నటిస్తున్న ఈ చిత్రానికి దర్శకత్వం స్వరాజ్ ప్రకాష్, సంగీత దర్శకత్వం జైదేవ్.

దూజ్ కా చాంద్

భరత్ భూషణ్ నిర్మిస్తున్న "దూజ్‌కా చాంద్"కు నితిన్‌బోస్ (గంగా - జమున ఫేమ్) దర్శకత్వం వహిస్తున్నారు. రోషన్ సంగీత దర్శకత్వాన్ని నిర్వహిస్తున్న ఈ చిత్రంలో భరత్‌భూషణ్, వి. నరోత్తా దేవి, ఆలోక్‌కుమార్, చంద్రశేఖర్, సులోచన, ఆషూలు నటిస్తున్నారు. పాటలు సాహిర్, మాటలు రాజేంద్రసింగ్ దేవీలు వ్రాస్తున్నారు.

దీవానా

రచయిత, దర్శకుడు అయిన మహేష్ కౌల్ అనుపమ చిత్ర బ్యానర్ క్రింద "దీవానా" అనే చిత్రాన్ని నిర్మించడానికి సంకల్పించారు. రాజ్‌కపూర్ సయీరా బానులు ప్రధాన పాత్రలను వహిస్తున్న ఈ చిత్రానికి సంగీతాన్ని శంకర్-జైకిషన్‌లు సమకూర్చుతుండగా పాటలను శైలేంద్ర, హస్రత్ జైపురీలు వ్రాస్తున్నారు.

శాంతారాం "శ్రీ"కి ఫొటోగ్రఫీ నిర్వహించిన త్యాగరాజ్ పెండార్కర్ ఈ చిత్రానికికూడా డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీగా పని చేస్తున్నారు.

సెప్టెంబరులో నాటీబోయ్ విడుదల

ప్రొడ్యూసర్, డైరెక్టర్ శక్తి సామంత తీసిన 'నాటీబోయ్' చిత్రంలో ఈ నెలలో విడుదల కాగలదు దీనిలో నాటీబోయ్‌గా కిషోర్‌కుమార్, నాయికగా కల్పన నటించారు. సంగీత దర్శకత్వం -ఎస్. డి. బర్మన్ పాటలు - శైలేంద్ర.

జెహ్రా డాగ్

నేరస్తుని కాక నేరాన్ని అణచివేయంది అన్న సూత్రంపై ఆధారపడి ఓ. పి. రాల్హాన్ తీస్తున్న "జెహ్రాడాగ్" చిత్రం నిర్మాణం నెట్టుమీద చురుగా జరుగుతోంది. రాజేంద్రకుమార్ మాలాసిన్హా, లలితాపావర్, సుందర్, టుంటుం, ముంతాజ్, మదన్‌పూరి ప్రభృతులు నటిస్తున్న ఈ చిత్రానికి రవి సంగీతాన్ని సమకూర్చుతున్నారు.

చిత్ర జ్యోతి

"చలన చిత్రానికి జీవం ఛాయాగ్రహణం"

కెమెరామన్ శ్రీ అన్నయ్య అభిప్రాయం

చలన చిత్ర నిర్మాణంలో ముఖ్యమైన అంగాలలో అతి ముఖ్యమైనది ఛాయాగ్రహణం బొమ్మ లేకపోతే సినిమాయే లేదు. ప్రతిభగల దర్శకత్వాన్ని, బ్రహ్మాండమైన నెట్టులనూ, తారల భావప్రకటననూ, ప్రతిఫలించేది ఛాయ. అటువంటి ఛాయాగ్రహకుడు, ఎంతో మెలకవగా వుండాలి. శ్రద్ధ చూపుతూ వుండాలి" అన్నారు సుప్రసిద్ధ ఛాయాగ్రహకుడు శ్రీ అన్నయ్య.

ఇటీవల "మహామంత్రి తిమ్మరుసు" చిత్రంతో మంచి పేరు తెచ్చుకున్న శ్రీ అన్నయ్య ఆంధ్రజ్యోతి విలేకరి చేసిన ప్రత్యేకమైన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ఇంకా ఇలా అన్నారు:

"చిత్ర నిర్మాణంలో రాత్రి పగలూ కష్టపడేవారు కెమెరామానే. షూటింగ్ వేళల్లో దర్శకులకీ, తారలకూ, తదితరులకూ కాస్తయినా విరామం దొరుకుతుందిగాని- ఛాయాగ్రాహకులకీ, ఆ శాఖ వారికీ దొరకదు. అంటే మాకు దొరకలేదనీ, వారికి దొరికిపోతున్నదనీ నా ఉద్దేశంకాదు. అసలు ఛాయాగ్రాహకుని బాధ్యత ఎంత కఠినమైనదో చెబుతున్నాను. ఇంత అవస్థపడి- బొమ్మ ఎంత బాగాతీయాలో అంతబాగా తీసి చూసేవళ్ళకు బాగుండేట్టుచేస్తే-చిత్ర నిర్మాతలు ఎందుకని ఛాయాగ్రాహకులను గుర్తించడంలేదో నాకు అర్థం కాకుండావున్నది. (అందరూ కాదని మనవి.)

"పదిమందితో పని"

"చిత్ర నిర్మాణం ఏ ఒక్క వ్యక్తిమీదా సాగేదికాదు. పది మందితో పని. పదిమందీ సరిగ్గా పనిచెయ్యాలి. అందులో ఛాయాగ్రాహకుడంటే ఒట్ల దగ్గరపెట్టబడిన, మరింత శ్రద్ధగా పనిచెయ్యాలి. ఎంతచేసినా-ఎంత బాగా తీసినాసరే-మన దక్షిణ భారతంలో- ఛాయాగ్రాహకుడంటే - చిన్నచూపే వున్నదని చెప్పడానికి విచారిస్తున్నాను.

"తారలకు, దర్శకులకు ఇతర సాంకేతిక వర్గానికీ కొందరు నిర్మాతలు చూపుతున్న గౌరవానికి 6 ఛాయాగ్రాహకుడు ఎందుకని అర్హుడు కాలేకపోతున్నాడో నాకు అర్థం కాదు. చిత్రంలోని ఛాయగ్రహణం బావుంటే ప్రజలంతా గుర్తిస్తున్నారు - పెచ్చుకుంటున్నారు. కాని - ఛాయాగ్రహణం అంటే - కెమెరా - అన్ చెయ్యడం మాత్రం కానేకాదు. కిష్టతరమైన శాఖ.

"చిత్ర దర్శకుడు - తనకు ఏవిధమైన "ఎఫెక్టు" కావాలో, ఏ రకమైన షాటు కావాలో చెబుతాడు. ఛాయా గ్రాహకులు దాన్ని అర్థంచేసుకొని, ఆ రకంగా తీయాలి. దీంట్లో చాలా రకాలయిన "షాట్స్" వుంటాయి 'లాంగ్‌షాటు' - మిడ్‌షాటు "క్లోజ్‌షాటు" మొదలైనవి. క్లోజ్ షాటులో, బాక్‌గ్రౌండు కనపించదు. ఒకవస్తువునుగాని, పాత్రనుగాని - పెద్దగా చూపించేందుకు ఉపయోగిపడుతుంది- "రియాక్షన్"కు ఉపయోగపడుతుంది. ఒక వాతావరణాన్ని చూపడానికి లాంగ్‌షాటు ఉపకరిస్తుంది. సన్నివేశానికి ఎలా అవసరమైతే అవిదంగా ఈ "షాట్స్" తీస్తాము. ఒక పెద్ద నెట్టునుగాని- ఎక్కువ మంది జనాన్నిగాని చూపవలసి వచ్చినప్పుడు లాంగ్‌షాటును ఉపయోగిస్తాము.

"షాట్స్ తీసేముందు, దర్శకుడూ ఛాయాగ్రాహకుడూ కలిసి "షాట్స్"ను గనక విభజనచేస్తే- వద్దతి బావుంటుంది. ఛాయాగ్రాహకుడు, కథనూ, కథతోపాటు ఎప్పటికప్పుడు సన్నివేశాలను తెలుసుకుంటూ వుండాలి. అట్లా అయితే చిత్రం తీయడంలో ఛాయాగ్రాహకుని "మూడ్" కూడా కనిపిస్తుంది.

"ఇన్‌డోర్"లో షూట్ చెయ్యడంకంటె అనుభవజ్ఞుడైన ఛాయాగ్రాహకునికి "అవుట్‌డోర్" తేలిక. అయితే అవుట్‌డోర్‌లో మన యిష్టంవచ్చినట్టు ఏర్పాటు చేసుకొనేందుకు వీల్లు వుండవు. సూర్యుని చలనాన్నిబట్టి, సరైన వేళను బట్టి బొమ్మ తీస్తే, మంచి ఫలితం వస్తుంది. కాని, దృశ్యానికి తగ్గ 'మూడ్'ను సృష్టించుకోవాలంటే 'ఇన్‌డోర్' అంత మంచిపద్ధతి మరొకటిలేదు. అవుట్‌డోర్‌లో కూడా, ఎండకు తగ్గట్టు లైట్లను 'మాచ్' చేసి- బొమ్మ తియ్యవచ్చును. ఈ పద్ధతిని మనంకూడా బాగా అవలంబిస్తున్నాము.

లైటింగ్ ఏర్పాటు

"ఛాయాగ్రహణంలో ముఖ్యమైనది—లైటింగు. ఛాయాగ్రాహకుడు లైటింగును ఏర్పాటు చేసుకోవడంలో చాలా జాగ్రత్త వహించాలి. ఒక వస్తువూహ మరొక వస్తువూహ వుండే దూరాన్ని గమనిస్తూ, ఏర్పాటు చేసుకునే 'కాంపోజిషన్స్' కూడా ముఖ్యమైనవే. లైటింగూ, కాంపోజిషనూ బాగుంటే ఛాయాగ్రహణం బాగున్నట్టు చెప్పుకోవచ్చు. లైట్లు ఏకాస్తన్నా తప్పుగా ఉపయోగిస్తే మొత్తానికే మోసం వస్తుంది. ఈ షాట్స్‌లో వచ్చే "ట్రిక్ షాట్స్" కేవలం - బుద్ధి ఉపయోగించి తియ్యవలసినవి. లెఖ్కాకట్టడంలో సరైన లెఖ్కాకట్టి — ఓర్పుచూపించి తీస్తే ట్రిక్ షాట్స్ బాగుంటాయి. ఒక్కొక్కప్పుడు, ఇన్‌డోరునూ అవుట్‌డోరునూ "మాచ్" చేస్తు షాటు తియ్యాల్సి వస్తుంది. అవుట్ డోర్‌లో "లైటు" ఏ విధంగా వున్నదో — అదే లైటు అదే విధంగా నెట్టులోనూ ఉపయోగించాలి. ఏమాత్రం తేడా వచ్చినా, తేడా తెలిసి పోతుంది. రాత్రి దృశ్యాలకూ, పగటి దృశ్యాలకూ కూడా, వేర్వేరు లైట్లను వాడతాము. ఆదేవిధంగా మిట్ట మధ్యాహ్నం ఎండలో బొమ్మ తీస్తూ దాన్ని అర్ధరాత్రి కింద చూపవచ్చును. ఒక్కొక్కప్పుడు పెద్ద నెట్టును చూపాలని. దానికి సగంనెట్టు మాత్రమే వేసి. మిగతా సగం పెయింట్ వేస్తారు ఇటువంటి "మాచ్ షాట్సు" చాలా జాగ్రత్తగా తియ్యాలి లేకపోతే సులభంగా గుర్తు పట్టవచ్చును. ఇటువంటి షాట్లను తియ్యడానికి — ఛాయాగ్రాహకునికి ఓర్పు ఎంతైనా అవసరం. చాలాటైమ్ కూడా పడుతుంది. అంత టైమూ తీసుకొంటే, 'చేతకాని వాళ్ళం' అనిపించుకోవలసి వస్తుంది. టైమ్ తీసుకోకపోతే, ఫలితం బావుండదు. ఇటువంటి ఇబ్బందులు ఎన్నో వుంటాయి.

శ్రీ అన్నయ్య

తగిన పరికరాలు

"ఛాయాగ్రహణంలో మనచిత్రాలు హిందీ చిత్రాలకు ఏమాత్రమూ తీసిపోవు. కాని, విదేశాలలో వున్నన్ని మంచి పద్ధతులూ; "ఎక్విప్‌మెంటూ" మనకూ లభించినట్టయితే, అంత పవిత్రతాన్ని చూపగలిగే ఛాయాగ్రాహకులు మనకూ ఉన్నారు.

"చిత్రంలో వున్న ఏ అంశం బాగున్నదని ఎవరు ప్రశంసించినా, ఆప్రశంక-ఛాయాగ్రాహకునికి చెందుతుంది. ఎందేలంటే, ఒక చిత్రంలోని "కళ" బాగుందని మెచ్చుకున్నారంటే, ఆ కళను ప్రేక్షకులు మెచ్చుకునే రీతిలో-ఛాయగ్రాహకుడి తీసి ఇచ్చాడన్న మాటేకదా! అట్లాగే ప్రతిదానిలో. ఐతే ఒకటున్నది-ఎంత పవిత్రతనం తెలిసిన ఛాయగ్రాహకుడైనా, ఎంత బాగా బొమ్మను తీసినా, లాబరేటరీలో సరిగ్గా 'ప్రింటు' కాకపోతే-దెబ్బతింటుంది. అందుకని, ఛాయగ్రాహకుడు లాబరేటరీ చేతిలో వున్నాడన్న మాట! చాలా మంది "ఫొటోగ్రఫీ బాగులేదని విమర్శిస్తూ వుంటారు. దానికి కారణం ఒక్కొక్కప్పుడు, 'లాబరేటరీ' కావచ్చును. అన్నారు శ్రీ అన్నయ్య.

శ్రీ అన్నయ్య (అసలు పేరు డి. ఎల్ నారాయణ) 1937 లో ప్రాగ్జ్యోతి స్టూడియోలో కెమేరా శాఖలో 'అప్రెంటీసు'గా చేరారు. ఆయన ప్రప్రథమంగా ఛాయాగ్రహణాన్ని నెరపిన చిత్రం కీ॥శే॥ హెచ్. ఎం. రెడ్డి తీసిన "సత్యమే జయం". ఆచిత్రం తర్వాత ఆయన మళ్ళీ అసిస్టెంటుగా, 'శోభనాచలం'లో చాలాకాలం పనిచేశారు. తర్వాత "కీలుగుర్రం" చిత్రానికి ఛాయాగ్రహణ దర్శకత్వం వహించారు. ఆ తరువాత, "తిలోత్తమ", 'ప్రియురాలు', 'ప్రతిజ్ఞ', 'వద్దంటే డబ్బు' 'ఆదర్శం', 'పెంకిపెళ్లాం', 'శోభ' 'మహాకవి కాళిదాసు' 'తిమ్మరుసు' మొదలైన 40 చిత్రాలకు ఛాయాగ్రాహకునిగా పనిచేశారు. (ఈ చిత్రాలలో తమిళం, కన్నడచిత్రాలు కూడా వున్నాయి. ప్రస్తుతం ఆయన 'వేములవాడ భీమకవి,' 'బొబ్బిలి యుద్ధం' చిత్రాలకు పనిచేస్తున్నారు.

కళాప్రపూర్ణవారి "ఇరుగు పొరుగులు"లో నిర్మల, సి. ఎస్. ఆర్., కృష్ణకుమారి

పి. ఏ. పి. వారి "కులగోత్రాలు" చిత్రంలో పద్మనాభం, గిరిజ, కృష్ణకుమారి

చిత్రసమీక్ష:

ఏక్ ముసాఫిర్-ఏక్ హసీనా

బిల్మాలయావారి చిత్రమనగానే సంగీతానికి, పాటలకు, ఫొటోగ్రఫీకి ఎక్కువ ప్రాముఖ్యం వుంటుందన్న విషయం హిందీ చిత్రాలు తరచుగా చూసే వారికి యిదే తెలిసిపోతుంది. నిర్మాత ఎస్. ముఖర్జీ తమ "లవ్ ఇన్ సిమ్లా" లో కూడా కథకు కాక పాటలకు, సంగీతానికి ఎక్కువ ప్రాధాన్యత యిచ్చారు. అలాగే సాధన, జాయ్‌ముఖర్జీలలో తీసిన రెండవ చిత్రం "ఏక్‌ముసాఫిర్, ఏక్‌హసీనా" (పరికురు-సౌందర్యం) లో కూడా ఈ సూత్రాన్నే ఆయన అనుసరించారు. చిత్రంలో కథ సంక్షిప్తంగా యిది.

1948 మే 15వ తేదీన బొంబాయిలో ఒక బ్యాంకి దోపిడీ జరిగింది. ఆ సమయంలో ఒక యువకుడు దొంగల ముఠా నాయకుని గుర్తుపట్టాడు. కాని ప్రమాదవశాత్తు కారులో నుంచి క్రిందపడి పూర్వస్మృతిని కోల్పోతాడు.

అతను ఆసుపత్రిలో వుండగా బైటాంబులో అతన్ని చంపివేయడానికి విఫలయత్నం జరుగుంది, అందులో ఆశా అనే యువతి కాకతాళీయంగా చిక్కుకొని అరెస్టవుతుంది.

అరెస్టయిన ఆశా కోర్టులో - సుదీర్ఘమైన ఫ్లాష్ బాక్‌లో - 1947 సంవత్సరంలో కాశ్మీర్ లోయలో జరిగిన ఒక అందమైన ప్రేమకథను వివరిస్తుంది. అజయ్ మెహ్రా అనే సైనికోద్యోగి సరిహద్దులలో జరిగే దాడులను ఎదుర్కొనడానికి కాశ్మీర్ లోయకు వస్తాడు. ఆ సమయంలో దొంగల బారిపడ్డ ఆశా అనే యువతిని రక్షింపబోయి దొంగలు విసిరిన చేత బాంబువల్ల పూర్వపు స్మృతిని కోల్పోతాడు.

ఆ స్థితిలోనే అతను ఆరు నెలల పాటు ఆశాతో సుందరమైన కాశ్మీర్ అడవులలో ప్రేమ యాత్ర సాగిస్తాడు. చివరికి ఎలాగో బొంబాయి చేరుకొని బ్యాంకి దోపిడీని చూసి కారు ప్రమాదానికి లోనై మరల స్మృతిని కోల్పోతాడు. పోలీసులు ఎంత ప్రయత్నించిన అతడు బ్యాంకీ దోపిడీని గురించి చెప్పలేడు కాని కాశ్మీర్ లోయలో లెఫ్టినెంట్ అజయ్‌గా తాను నిర్వహించిన కార్యకలాపాలను వివరిస్తాడు.

వతాకా సన్నివేశంలో అజయ్ ఒక ఇంద్రజాల నృత్యాన్ని ఏర్పాటుచేసి ముఖ్య వ్యక్తులు సందరినీ ఆక్కడకు రావిస్తాడు. దొంగల ముఠా నాయకునితో జరిగిన సంఘర్షణలో ఆశనికి తిరిగి స్మృతిపోయి బ్యాంకి దోపిడీ సంఘటన, కాశ్మీర్‌లో జరిగిన ప్రేమ కలాపాలు గుర్తుకు వస్తాయి.

దొంగలు అరెస్టు కావడంతోను, "జస్ట్ మ్యారీడ్" అన్న బోర్డుతో ఆశా, అజయ్‌లు కాశ్మీర్ బోటులో ప్రవేశించడంతోను కథ ముగుస్తుంది.

కథ కాస్త తికమకగానే వుంటుంది. అయితే షేవాన్ రిట్వీ, ఎస్. హెచ్. బీహారీ, మెహ్దీ అలీఖాన్‌లు వ్రాసిన పది పాటలతోను, నౌషాద్ గలగలల మంజుల నినద స్వరాలను మేళవించిన ఓ. పి. నయ్యర్ సంగీతంతోను చిత్రానికి పరిపుష్టి చేకూరింది.

కథలో ఎక్కువ భాగం"ఫ్లాష్‌బాక్"లో నడుస్తుంది. చిత్రంలో కథానాయకునకు మూడునాలుగుసార్లు పూర్వస్మృతి పోగొట్టడంవల్ల అమ్నేషియా పైనే చిత్రం ఆధారపడివుందా అనిపిస్తుంది.

చిత్రంలో ముఖ్యంగా చెప్పుకొనవలసింది. చూడవలసింది ఫొటోమిస్ట్రీ ఫొటోగ్రఫీ సుందరమైన కాశ్మీర్ దృశ్యాలను ఆయన ప్రతిభా వంతంగా నెబ్యులాయిడ్‌లోనికి ఎక్కించారు.

ఇకపోతే ఆశా, అజయ్‌లుగా సాధనా, జాయ్ ముఖర్జీలు తమనటనలో మరొక మెట్టు అధిగమించారు. హాస్య జంటగా రాజేంద్రనాథ్, ధుమాల్ ఇంకా కమల్ కపూర్, సిద్దూ, జగదీష్‌రాజ్ ప్రభృతులు ఈ చిత్రంలో నటించారు.

తక్కటి సంగీతంతోను వెన్నెలకంటే మిన్న అయిన ఫొటోగ్రఫీతోను రాజ్ ఖోస్లా దర్శకత్వంలో తయారైన "ఏక్ ముసాఫిర్-ఏక్‌హసీనా" చిత్రాన్ని పూర్తి పిక్చర్సు వారు ఇటీవలే ఆంధ్రలో విడుదల చేశారు.

—వెంకట్రావు.

ఫిర్ వొహీ దిల్ లయా హూన్

దర్శక నిర్మాత నజీర్‌హుస్సేన్ తీస్తున్న కొత్త చిత్రం "ఫిర్ వొహీ దిల్ లయా హూన్" లోని కొన్ని దృశ్యాలను ఈ నెలాఖరులో కాశ్మీర్‌లో తీయడానికి సంకల్పించారు. ఈ చిత్రంలో ఆశాపరీఖ్, జాయ్ ముఖర్జీలు ప్రధాన పాత్ర వహిస్తున్నారు.

రాజేంద్రనాథ్, తబస్సుమ్, ప్రాణ్ ప్రభృతులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీత దర్శకుడు ఓ. పి. నయ్యర్.

సూర్‌దాస్‌పై చిత్రం

సూరదాస్ జీవితాన్ని యితివృత్తంగా తీసుకొని నవకళా కేంద్రం వారు తీస్తున్న చిత్రానికి శ్రీ ఎస్. ఎన్. త్రిపాఠి దర్శకత్వం వహిస్తున్నారు. దానిలో సూరదాస్ పాత్రను భరత్ భూషణ్, తదితర పాత్రలను కల్పన రత్నా, ప్రేమ్, త్రిలోక్ కపూర్, జీవన్, పందన ప్రభృతులు నిర్వహిస్తున్నారు. సంగీతం చిత్రగుప్త.

పురుష వేషంలో ఆశాపరిఖ్

మద్రాసులో ఒక స్టుడియో చిత్రనిర్మాత వాసూ మీనన్ తనకు అనతి దూరంలో నిలుచున్న బోయ్ వైపు చూసి "కాఫి తీసుకురావోయ్" అన్నారు. కాని ఆ బోయ్ కదలలేదు. నీకే చెప్పేది! వెళ్ళి కాఫీ పట్టుకు అనిగద్దించారాయన.

ఇంతలో ఆ బోయ్ వాసూ మీనన్ ముందుకువచ్చి నిల్చొని శ్రీ కంఠంతో "ఏమండీ నేను మీకు కాఫీ తెచ్చి యివ్వాలా? అని అడిగాడు.

దానితో వాసూ దిగ్భ్రమచెంది "ఓహో"; మీరా ఆశా! చెరిపెరిసారీ! నేను మిమ్మల్ని గుర్తుపట్టలేదనుకుంటే!" అన్నారు.

ఆశాపరీఖ్ శ్రీ వాసూ మీనన్ తీస్తున్న నాలుగవ చిత్రంలో నాయకగా నటిస్తున్నది. గురుదత్ నాయకుడుగా నటిస్తున్న ఈచిత్రంలోని కొన్ని దృశ్యాలను ఇటీవలే మద్రాసు స్టూడియోలలో చిత్రీకరించారు.

ఎన్నికల నియమావళి సవరణ బిల్లు: రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 — ఎన్నికల నియమావళికి సంబంధించిన ఒక సవరణను రాజ్యసభ నిన్న ఆమోదించింది.

ఈ సవరణ రీత్యా బ్యాలెట్ చిత్రాల ప్యాకెట్‌లను చూడదీయవలసిందిగా ఉత్తర్వు చేసేముందు ఎన్నికల కమిషన్ దానికి తగిన కారణాలను రికార్డు చేయవలసివుంది.

ఇండియాలో కాశ్మీర్‌ను విలీనంచేసే కార్యక్రమం

క్రమంగా అమలు జరుగుతున్నదని లోకసభలో శ్రీ లాల్‌బహదూర్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6—

జమ్మూ - కాశ్మీర్ రాష్ట్రాన్ని ఇండియాలో విలీనంచేసే కార్యక్రమం క్రమక్రమంగా అమలుజరుగుతున్నదని, అయితే ఈ విషయంలో మనమేదైనా చిక్కును కలిగిస్తే అది చాలా దురదృష్టకరం కాగలదని హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు లోకసభలో చెప్పారు.

కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని గురించి సభ్యులు అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానమిస్తూ, కాశ్మీర్‌నుంచి లోకసభకు ప్రత్యక్షంగా ప్రతినిధులను ఎన్నుకొనాలన్న ప్రతిపాదనను కాశ్మీర్ ప్రధాని బక్షీ ఘులాం మహమ్మద్ పూర్తిగా ఆమోదించారని, ఆయన నుంచి ఈ విషయంలో త్వరలోనే ఒకవార్త రాగలదని శ్రీ శాస్త్రి అన్నారు.

కాశ్మీర్‌ను పూర్తిగా ఇండియాలో విలీనంచేయడానికి రాజ్యాంగం రీత్యా ఏమీ చిక్కులు లేవని, జమ్మూ, కాశ్మీర్ ప్రభుత్వంతో సంప్రదించిన పిదప ఆ రాష్ట్రాన్ని ఇండియాలో విలీనం చేయడానికి వివిధ దర్యలను తీసుకొన వచ్చునని రాజ్యాంగంలో వుందని ఆయన చెప్పారు.

దానిని అనుసరించి విలీనం కార్యక్రమాన్ని క్రమక్రమంగా అమలు జరుపుతున్నామని, ప్రతివారూ కాశ్మీర్ పూర్తిగా ఇండియాలో విలీనమవ్వాలని కోరడం సహజమని ఆయన అన్నారు.

రాజ్యాంగంలో కాశ్మీర్‌కు సంబంధించిన 370 ఆర్టికల్‌ను తొలగించినవక్షంలో తాను దానిని పట్టించుకొనానని శ్రీ బక్షీ ఘులాం మహమ్మద్ ప్రకటించారన్న వార్తను శ్రీ హెచ్. వి. కామత్ హోంమంత్రికి దృష్టికి తెస్తూ, ఇది వది సంవత్సరాలక్రితం షేక్ అబ్దుల్లా అనుసరించిన వైఖరిని జ్ఞప్తికి తేవడం లేదా అని అడిగారు.

ధానిపై శ్రీ శాస్త్రి మాట్లాడుతూ శ్రీ కామత్ వ్యక్తుల పేర్లను ప్రస్తావించినందుకు తాను విచారిస్తున్నానని, అతిముఖ్యమైన ఈ సమస్యలో (కాశ్మీర్‌ను ఇండియాలో విలీనంచేసే సమస్య) మనం ఏదైనా వివాదాన్ని కొని తెచ్చిన పక్షంలో అది చాలా దురదృష్టకరం కాగలదని అన్నారు.

అంతకు ముందు శ్రీ ప్రకాశ్‌వీర్‌శాస్త్రి ప్రసంగిస్తూ కాశ్మీర్‌పై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకొన్నామని ప్రధాని నెహ్రూ బక్షీ ఘులాం మహమ్మద్ పలుసార్లు ప్రకటించారని. అయితే కాశ్మీరుకు యింకా ప్రత్యేక ప్రతిపత్తిని ఎందుకు యిస్తున్నారని ప్రశ్నించారు.

దానికి హోం మంత్రి సమాధానమిస్తూ రాజ్యాంగంలో కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని యివ్వడం జరిగిందని కాశ్మీర్‌లో కొంత భాగాన్ని పాకిస్తాన్ దురాక్రమణలో వున్నందువల్ల, సరిహద్దులలో అనేక సంఘటనలు జరుగుతున్నందువల్ల ఈ ప్రత్యేక ప్రతిపత్తి కొంతకాలం కొనసాగుతుందని చెప్పారు.

రిజర్వు బ్యాంకి సవరణ బిల్లు

రాజ్యసభచే ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6— రిజర్వు బ్యాంకి సవరణ బిల్లుపై నేటి రాజ్య సభ సమావేశంలో కొద్ది సేపు చర్చ జరిగిన పిమ్మట సభవారు ఆమోదించారు.

ఈ బిల్లును దిగువసభ ఇదివరకే ఆమోదించింది. మనదేశంనుంచి ఎగుమతులను ప్రోత్సహించే నిమిత్తం ఋణసౌకర్యాలను కలుగజేసే విషయంలో నిబంధనలను సడలించే నిమిత్తం ప్రధానంగా ఈబిల్లు రూపొందించబడింది.

చర్చసందర్భంలో శ్రీ తోహిత్ దేవ్ (పి. ఎస్. పి.) మాట్లాడుతూ బిల్లులోని అంశాలు చక్కగా అమలుపరిచే చర్యలుతీసుకోవాలని కోరారు.

శ్రీ భూపేష్‌గుప్తా (కమ్యూనిస్టు) మాట్లాడుతూ, బ్యాంకులను, ఎగుమతి, దిగుమతి వాణిజ్యాన్ని, జాతీయం చేయాలన్న తమ పార్టీ ప్రతిపాదనలను పునరుద్ఘాటించారు.

బిల్లును ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ బి. ఆర్ భగత్ మాట్లాడుతూ, బ్యాంకులను జాతీయంచేసే సమస్య చాల పెద్ద సమస్య అని, అనేకసార్లు ఈ సమస్యను గురించి పార్లమెంటులో చర్చించడం జరిగిందని చెప్పారు. ఎగుమతి, దిగుమతి వాణిజ్యానికి సంబంధించినంతవరకు ప్రభుత్వ రంగంలో ఇప్పటికే ప్రారంభించబడి వున్నదని, ఏమైనప్పటికి మన సాంప్రదాయ సిద్ధమైన వస్తువుల ఎగుమతివిషయంలో మాత్రం, ఆ వాణిజ్యాన్ని ఆ వస్తువుల ఉత్పత్తిదార్లకే విడిచిపెట్టడం సముచితమని ప్రభుత్వ

ధరావళి

బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబరు 6 —

విజయవాడలో :

బంగారం పాట్లా (10 గ్రాములు)	128-00
,, మూసా	127-75
నవరసి	101-5
వెండి 1 కి॥ గ్రా॥	216-00
,, 10 గ్రా॥	2-25
మచిలీపట్నంలో బంగారం రెడి	130-00
ఫార్వర్డ్	128-00
నవరసి	160-00
వెండి 1 కి॥ 11 గ్రా॥	223-50
వెండి 10 గ్రా॥	2-30
కలకత్తాలో వెండి రెడి	218-00
వెండి ఫార్వర్డ్	218-30
నవరసి	100-00
బొంబాయిలో : బంగారం రెడి	126-95
ఫార్వర్డ్	126-70
నవరసి	98-00
వెండి రెడి	219-60
ఫార్వర్డ్	219-90

బొంబాయి మార్కెట్

ఆముదం	167-00
వేరుశనగ	248-50
అవిసెగింజలు	40-12
వత్తిగింజలు	103 50

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో కొత్తవి	170-00
పాతవి	204-00
రాజమండ్రిలో కొత్తవి	150-00
పాతవి	170-00
అమలాపురంలో : కొత్తవి వెయ్యి	155-00
నూడువి ,,	178-00
పాలకొల్లులో	180-00

అంబాజీపేట కురిడీకాయ ధరలు

గండేరా (1600 కి)	273-00
గండేరా చిప్పకాయ	227-00
గటగటా ,,	265-00

గోతాముల ధరలు

గోతాములు 100 కి : డి.బ్ల్యు.	133 00
ఫార్వర్డ్ సెప్టెంబర్	114-50
వాకాడంపటు 110 కి :	110-50

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, సెప్టెంబర్ 6—విజయవాడ వ్యవసాయ మార్కెటింగ్ ఆఫీసరు నేడు అందజేసిన ఉత్పత్తిదారులనుంచి కొనుగోలుచేయ దొరకు ధరలు: (ఒక క్వింటాల్: 100 కిలో గ్రాములు, లేక 220¾ పౌనులు)

ధాన్యం

నంబర్లు : విజయవాడ	44-94
,, కాకినాడ	43-61
అక్కుళ్ళు . విజయవాడ	37-87
,, తాడేపల్లిగూడెం	36-84
,, కాకినాడ	38-80
,, అమదాలవలస	39-33
పప్పుకృష్ణకాటుకలు : తాడేపల్లిగూడెం	40-13
పన్నాలు : అమదాలవలస	40-00
మొలగొలుకులు : నెల్లూరు	48-53

మిల్లు బియ్యం

పన్నాలు విజయవాడ	64-06
,, అమదాలవలస	63-63
అక్కుళ్ళు : విజయవాడ	58-44
,, తాడేపల్లిగూడెం	58-11
,, కాకినాడ	58 27
,, అమదాలవలస	60 22
పప్పుకృష్ణకాటుకలు : తాడేపల్లిగూడెం	66-22
నంబర్లు : కాకినాడ	70-66
,, చిత్తూరు	76-98
మొలగొలుకులు : నెల్లూరు	70-50

వేరుశనగ

కాయలు : విజయవాడ	61-12
,, నంద్యాల	70-00
,, ఆదోని	69-67
,, విజయనగరం	68-62
పప్పు : విజయవాడ	86-06
,, నంద్యాల	93-75
,, ఆదోని	89-50
,, విజయనగరం	88-48
గుళ్ళు : విజయవాడ	191-25
,, నంద్యాల	182-50
,, ఆదోని	182-20
,, విజయనగరం	180-00

అపరాలు

కందులు: విజయవాడ	51-50
,, గుంటూరు	54-06
,, అమదాలవలస	45-16
మినుములు : విజయవాడ	84-00
,, గుంటూరు	89 56
,, అమదాలవలస	73-12
పెసలు : విజయవాడ కొత్తవి	48 00
,, గుంటూరు పల్లని	55 00
,, అమదాలవలస	51 04
శనగలు : విజయవాడ	46 06

తెల్లనూలు

మొదటిరకం. అనకాపల్లి :	70-06
కూడవరకం, ,,	63-70
మొదటిరకం, చిత్తూరు	61-06
మూడవరకం, ,,	52-33

టీ డి పప్పు

పేటపాటెంలో : అమెరికన్ రకం	403 63
,, చేతాలీ	409 09
,, బట్టలు	395 50
,, పుత్తూలు	309 09

"స్థూలాల్లో బోధనా పరికరాల కొరతను తొలగించాలి"

కృష్ణాజిల్లా పరిషత్తు నివేదికపై ప్రభుత్వం సమీక్షలో వివరణ

బందరు, సెప్టెంబర్ 6— కృష్ణా జిల్లా పరిషత్తు 1960 - 61 సంవత్సరపు పరిపాలనా నివేదికపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమీక్షను ఇటీవల జరిగిన జిల్లా పరిషత్తు సమావేశంలో చేపట్టి చేశారు. సమావేశానికి చైర్మన్ శ్రీ మాగంటి అంకినీడు అధ్యక్షత వహించారు.

కొన్ని పంచాయతి సమితులకు బడ్జెట్లి సుంజూరును పంపే విషయంలో పరిషత్తు రెండునుంచి నాలుగు మాసాలవరకు వ్యవధి తీసుకొన్నదని. ఈ విషయంలో జాప్యాలను తగ్గించాలని ఆ సమీక్షలో వివరింపబడింది.

తృతీయ పంచవర్ష ప్రణాళిక పూర్తి ఆమ్యేనాటికి మంచినీటి సౌకర్యాలులేని గ్రామమే వుండకూడదని ప్రభుత్వం అభిప్రాయాన్ని సమీక్ష స్పష్టపరచింది.

వివిధ అభివృద్ధి, సాంఘిక సంక్షేమ కార్యక్రమాలలో ప్రజల చొరవ పైన నే పంచాయతీ రాజ్య విజయం ఆధారపడి వుంటుందనికూడా తెలియజేయబడింది.

ప్రాథమిక విద్య విషయంలో స్కూల్‌కు వెళ్ళేవయస్సుగల పిల్లలకు ఇంకా అనేక వదుపాయాలను కలిగించాలని. పాఠశాలల భవనాలకు తగిన వసతి దన సహాయం లభించడానికి ప్రజలలో అధిక ప్రోత్సాహాన్ని కలిగించాలని సమీక్షలో తెలిపారు.

ఉన్నత పాఠశాలల విషయంలో ఫర్నిచర్, పరికరాలు, పటాలు మొదలైనవి దాదాపు అన్ని పాఠశాలల్లోను లేవని, బోధన పరికరాల సరఫరా విషయంలో పరిషత్తు తగిన ఏర్పాట్లు చేయాలని కూడా సమీక్షలో వివరించబడింది.

పరిషత్తు నిర్వహణక్రిందనున్న రోడ్ల పరిస్థితిని మెరుగుపరచవలసిన అవసరమున్నదని, పరిషత్తు. సాయా సంఘాల సభ్యులు సక్రమంగా సమావేశాలకు హాజరు కావాలని ప్రభుత్వం వివరించింది.

తాడేపల్లి గూడెంలో శ్రీ కపర్దీకి వీడ్కోలు

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 6— శ్రీ ఎం. వి. ఎస్. కపర్దీ గారవార్థం ఈ నెల నాల్గవ తేదీన స్థానిక కమ్యూనిస్టు కమిటీ, ఆర్. టి సి. ఉద్యోగులు. మునిసిపల్ పనివారు, రిక్షావారు, హోటల్ పనివారల సంఘాలు తేనీటి విందు ఏర్పాటు చేశారు. రష్యా కార్మిక సంఘాల కేంద్ర సంఘం ఆహ్వానంపై శ్రీ కపర్దీ మాస్కో వెళ్ళనున్న సందర్భంలో ఈ వీడ్కోలు విందు చేశారు. వర్తకుల సంఘం అధ్యక్షులు శ్రీ ఎం. సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

శ్రీ ఎం. నరసింహారావు తదితరులు ప్రసంగించారు. శ్రీ కపర్దీ ఉచిత రీతిని సమాధానం చెప్పారు.

ఎరువుల వ్యాపారులు, ఇతర వర్తకులు ధనయాపంలో ఆయనకు బహుమతులిచ్చారు. ఆర్. టి. సి. ఉద్యోగులు శ్రీ కపర్దీకి ఇచ్చే నిమిత్తం 500 రూపాయలు వసూలు చేశారు.

మునగపాక యువజన మందిరం

మునగపాక, సెప్టెంబర్ 6— విశాఖపట్టణం జిల్లా, అనకాపల్లి తాలూకా, మునగపాక గ్రామీణ యువజన మందిరం సర్వసభ్య సమావేశం అధ్యక్షులు శ్రీ గోగుల వెంకటసత్యనారాయణగారి అధ్వర్యాన ఇటీవల జరిగింది.

ఆట వస్తువులు, దిన, వారపత్రికలు కొన్నందుకు సమావేశం తీర్మానించింది.

మందిరాన్ని రిజిస్టర్ చేయడానికి తీర్మానిస్తూ, ఈ దిగువ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు : శ్రీ గోగుల వెంకటసత్యనారాయణ, ఉపాధ్యక్షులు : శ్రీ కాకి అప్పారావు. కార్యదర్శి : శ్రీ వెంకటకోట జోగినాయుడు, సహాయ కార్యదర్శి : శ్రీ ఆడారి పోలయ్య. కోశాధికారి : శ్రీ కోరిమిల్లి దేవనరాజు. క్లబ్ లీడరు : శ్రీ వరిగొండ విశ్వేశ్వరరావు. అగ్రికల్చరల్ లీడరు : శ్రీ దొడ్డి అప్పలనాయుడు. శ్రీ దాడి వెంకట అప్పారావు. శ్రీ మొతికా వీరభద్రుడు.

మిర్చి

మిర్చి రేపవాళ గుంటూరులో :	225-00
,, బి. 2 రకం ,,	210-00
,, దర్లరకం ,,	225-00

నెయ్యి

గుంటూరులో:	600-00

పిప్పళ్ళకాయలు

విజయవాడలో 1000 కి	
రు. 5-00 నుంచి రు 14-00	

పసుపు

దుగ్గిరాలలో కొమ్ములు	151 50
కాన్పూరు	153-00
కడపలో కొమ్ములు	154-00
దుంపలు	142-00

జనపనార

విజయనగరం మొదటిరకం	61-62
,, రెండవరకం	57-6
,, మూడవరకం	52-25
అమదాలవలస : మొదటిరకం	56-00
,, రెండవరకం	53 33
,, మూడవరకం	50-86



ఇటీవల విజయనగరంలో రోటరీ గవర్నర్ శ్రీ మద్ది సుదర్శనం 80 వేల రూపాయల విలువగల మందులను పంచుతున్నప్పటి చిత్రం

సత్తెనపల్లిలో పోస్టల్ ఉద్యోగుల సమావేశం

సత్తెనపల్లి, సెప్టెంబర్ 6— ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయీస్ (పోస్టుమెన్ క్లాసు 4, ఇ. డి. ఉద్యోగుల) సంఘం, సత్తెనపల్లి బ్రాంచి సర్వసభ్య సమావేశం ఈ నెల రెండవ తేదీన, సత్తెనపల్లి సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ శ్రీ జి వెంకయ్యగారి అధ్యక్షతను సత్తెనపల్లి పోస్టాఫీసు ఆవరణలో జరిగింది. సుమారు 50 మంది సభ్యులు హాజరయ్యారు. ఇ. డి. కమిటీ రిపోర్టు సాధ్యమైనంత త్వరలో అమలు జరపాలని, ఇ. డి. కాండక్టు రూలు నెంబరు వెంటనే రద్దు చేయాలని, కొన్నిమరి విషయాలను చర్చించారు.

తరువాత ఈ క్రిందివారిని కార్యనిర్వాహక వర్గానికి ఎన్నుకొన్నారు : శ్రీ యు లు ముప్పాళ్ళ ప్రభాకరరావు (అధ్యక్షులు) మంగెర కామేశ్వరరావు (ఉపాధ్యక్షులు) డి. సత్యనారాయణ (బ్రాంచి కార్యదర్శి) కె. కోటేశ్వరరావు జి. హనుమంతయ్య, కె. హనుమంతరావు, షేక్ మస్తాన్ సాహెబ్ మరి అయిదుగురు కార్యవర్గ సభ్యులుగాను ఏకగ్రీవంగా ఎన్నుకొనబడినారు. షేక్ కమాల్ మహబూబ్, యం. ప్రభాకరరావు. జి. హెచ్. సోమయ్యగార్లు ఉపన్యసించారు. శ్రీ డి. సత్యనారాయణ అంతోపన్యాసంతో సభ ముగిసింది.

ప్రముఖ న్యాయవాది శ్రీ వడ్లమూడి వేంకట నరసింహారావు మృతి

బాపట్ల, సెప్టెంబరు 6—స్థానిక, ప్రముఖ న్యాయవాది, శ్రీ వడ్లమూడి వేంకట నరసింహారావు పంతులుగారు, గత రెండవ తేదీన తమ 65 వ మేట, భార్య, ఒక కుమార్తె, ముగ్గురు కుమారులను విడచి, మృతిచెందారు. వీరు కొంతకాలం, బాపట్ల బ్యాంకి అధ్యక్షులుగను, న్యాయవాది సంఘం అధ్యక్షులుగను, పనిచేశారు. శ్రీ వడ్లమూడి సీతారామారావు (అడ్వకేటు) వీరి ఏకైక పుత్రులనూ ఆంధ్ర దేశప్రముఖ నటకులు శ్రీ బందారపల్లి లింగేశ్వరరావుగారి సతీమణి, విదేశవ్యవహారాల శాఖోద్యోగి, (న్యూఢిల్లీ) శ్రీ కోటంరాజు ప్రతాప్‌గారి సతీమణి, బెంగుళూరు వాస్తవ్యులు, యిన్‌కంటాక్సు శాఖోద్యోగి శ్రీ యం. ప్రభాకర్‌గారి సతీమణి వీరికుమార్తెలే. కీర్తిశేషులు కోటంరాజు రామారావుగారు, వీరికి ఆప్తమిత్రులు విద్యాసంకులు వీరికి బాల్యంనుంచి సాహచర్యం, న్యాయవాది సంఘం, జాతీయకాంగ్రెస్, తదితర సంస్థలు సంతాపతీర్మానాలు చేశాయి.

చెరుకూరపాడు, సెప్టెంబర్ 6— గుంటూరు జిల్లా చెరుకూరపాడుకు పైలు దూరంలో మొన్న మూడవ తేదీన పిడుగు పడి, వంటచెరువు మేడాను కాలిపోయింది. ప్రక్క పొలంలో రైతులు పనిచేస్తున్నారు. అయితే, ఎవరికీ ప్రమాదం జరగలేదు.

ఏజెన్సీ ప్రాంతాలలో తపాలాసౌకర్యాలు విస్తరణ

భద్రాచలం డివిజన్‌లో ఈ ఏడు కొత్తగా 13 పోస్టాఫీసులు ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, సెప్టెంబర్ 6—భద్రాచలం డివిజన్‌లోని ఏజన్సీప్రాంతాలలో ఈ ఏడాది (1962-63 సంవత్సరం) కొత్తగా 13 బ్రాంచి పోస్టాఫీసులను ప్రారంభించనున్నట్టు, ఇక్కడ ఒక అధికారి వివరించారు.

ఈ 13పోస్టాఫీసులలో అప్పుడే గుండల, సీతారామపురంలలో రెండింటిని నెలకొల్పారు. మిగిలిన గ్రామాలలో త్వరలో వీటిని ప్రారంభిస్తారు.

మిగతా పదకొండు గ్రామాలు ఇవి: అలిచెర్ల, కట్టి, కూటూరు, ఆర్యూరు, మర్రిగూడెం, పేకుబాక్. గొరవరంకాలనీ, ఆర్. కొత్తగూడెం. లిగ్గిపురం, కొత్తూరు, ఈదర.

ఏలూరు కూరగాయల వర్తకుల సంఘం

ఏలూరు, సెప్టెంబర్. 6— ఏలూరు రిటెయిల్ వెజిటబుల్ మర్చంట్సు ఆసోసియేషన్ సర్వసభ్య సమావేశం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరిగింది

నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు: ప్రెసిడెంటు: శ్రీ దారపు సూర్యనారాయణ. వైస్ ప్రెసిడెంటు శ్రీ పురందిద్దయ్య. కార్యదర్శి: శ్రీనుపులేటి వెంకటరత్నం, సహాయ కార్యదర్శి: శ్రీ కట్టానాగభూషణం. కోశాధికారి: శ్రీ మావూరి జంగారయ్య, మరి నలుగురు కార్య వర్గ సభ్యులను కూడా ఎన్నుకొన్నారు.

సంఘాన్ని రిజిస్టర్ చేయించడానికి, అందుకయ్యే ఖర్చులను ఆమోదిస్తూ తీర్మానించారు.

ఏలూరు పట్టణ ఉపాధ్యాయ సంఘం

ఏలూరు, సెప్టెంబర్ 6—ఏలూరు పట్టణ ఉపాధ్యాయ సంఘం సర్వ సభ్య సమావేశం థియోసాఫికల్ ప్రెయిసింగ్ స్కూల్‌లో జరిగింది.

సభకు శ్రీ కె. వెంకట్రావు అధ్యక్షత వహించారు. పట్టణ ఉపాధ్యాయ సంఘానికి ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా శ్రీ డి. ఎస్. సుబ్రమణ్యం, ఉపాధ్యాయులుగా శ్రీయుతులు జోస్పుల వెంకట్రావు బి వి. సుబ్బయ్య; ప్రధాన కార్యదర్శిగా శ్రీ నోరి రామశర్మ, సహాయ కార్యదర్శులుగా శ్రీయుతులు పి. శ్రీ రామమూర్తి, మెషాక్, పి. నాగభూషణం. మరి 8 మంది కార్యవర్గ సభ్యులుగాను ఎన్నికైనారు.

మహబూబాబాద్ మునిసిపల్ ఎన్నికలు

అప్పుడే సన్నాహాలు ప్రారంభం

మహబూబాబాద్, సెప్టెంబర్ 6—మహబూబాబాద్ పట్టణం మునిసిపల్ ఎన్నికల సన్నాహాలు జోరుగా జరుగుతున్నవి. ఎన్నికలకు వ్యవధి ఇంకా రెండు నెలలున్నప్పటికి హడావుడి మాత్రం ఆరంభమైనది. కాంగ్రెస్. పట్టణ అభివృద్ధి సమితి, కమ్యూనిస్టు. స్వతంత్ర అభ్యర్థులకు తీవ్రంగా పోటీ జరిగే సూచన లున్నవి.

ఈసారి మునిసిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీకి కొట్టి మెజారిటీ రావచ్చునని ప్రజలు అనుకొంటున్నారు. మొత్తం వార్డులు పదిహేను. స్వాతంత్ర్యం విడచి మునిసిపల్ ఎన్నికలు ఒక్కసారే జరిగినవి. కొందరు పాత కాంగ్రెస్ కార్యకర్తలకు సీట్లు దొరికే సూచనలు లేనందున నిరుత్సాహం కనపరుస్తున్నారు.

మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు తాత్కాలిక అధ్యక్షులుగా శ్రీ మహమ్మద్ అలీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు చిత్రదుర్గ వార్త.

మదరాసులో త్యాగరాజ గాన సభలు

మద్రాసు, సెప్టెంబర్ 6—ఈ నెల 1 వ తేదీన మదరాసు శ్రీ త్యాగరాజ నగర్‌లో శ్రీ మేకా రామచంద్ర అప్పారావు (ఉయ్యూరు) జమీందారు గారి త్యాగరాజ మందిరంలో త్యాగరాజ గానసభలు ప్రారంభమైనాయి. సదస్యులకు, గాయకులకు, శ్రీ అప్పారావు స్వాగతం చెప్పారు.

సభా ప్రారంభంలో శ్రీ దాసరి లక్ష్మణకవి (పిఠాపురం) దైవ ప్రార్థన చేశారు. శ్రీ నేదునూరి కృష్ణమూర్తి (పిఠాపురం) గాత్రం. శ్రీ అన్నవరపు రామస్వామి (విజయవాడ) వైలిన్, శ్రీ కోయంబత్తూరు రామస్వామి (మదరాసు) మృదంగం శ్రీ గుంటువల్లి కృష్ణమూర్తి (తెనాలి) కంజిర వాద్యాలతో శ్రోతలను ఆనందపరిచారు శ్రీ బుగ్గా పాపయ్యశాస్త్రి (రాజమండ్రి) గాయకుల విశిష్టతను తెలియపరస్తూ వందన సమర్పణ చేశారు ఈ సభకు పురప్రముఖులే గాక, సభా కార్యకర్తలు, సంగీత విద్వాంసులు మొదలగువారు చాలామంది విచ్చేశారు.

2 వ తేదీన శ్రీ తల్లా కృష్ణమూర్తిశాస్త్రి (రాజమండ్రి) గాత్రం, శ్రీమతి మాలతి పద్మనాభరావు (హైదరాబాదు) గాత్రం, కుమారి కమల (కరైకుడి) వైలిన్, శ్రీ వానన్, మృదంగం, కె. బాలయ్యంగారి మనుమడు అండ్ మోర్సింగు. వాద్యములతో కచేరీ జరిపారు. శ్రీ దాసరి లక్ష్మణకవి వందన సమర్పణ చేశారు.

పుయ్యూరులో జూనియర్ హిందీ పండిట్స్ శిక్షణకు ప్రారంభోత్సవం

పుయ్యూరు, సెప్టెంబర్ 6— స్థానిక హిందీ ప్రేమీమండలి అధ్యక్షులు డాక్టర్ కె. రంగారావు "జూనియర్ హిందీపండిట్స్ ట్రయినింగ్ కాలేజీ" కి ఇక్కడి ప్రారంభోత్సవం చేశారు. యడవల్లి శ్రీరామమూర్తి, పల్నాటయుల మృత్యుంజయ శర్మ గారలు జాతీయ భాషాప్రచార ఆవశ్యకతను గురించి మాట్లాడారు. శ్రీ మూర్తి గంగాధరశాస్త్రి (ప్రిన్సిపాలు, జూనియర్ హిందీ పండిట్స్ ట్రయినింగ్ కాలేజి ఉయ్యూరు) విద్యార్థులు శిక్షణాలయమనే క్రమశిక్షణ, ఉత్తమ చరితను అలవర్చుకొన వలెనని అన్నారు. విద్యార్థుల "జనగణమన" ప్రార్థనతో సభ ముగిసింది.

సోంపేటలో వర్షాభావంవల్ల కాటక పరిస్థితులు

ప్రభుత్వానికి శ్రీ పద్మనాభరావు విజ్ఞప్తి

సోంపేట, సెప్టెంబర్ 6—సోంపేట తాలూకా కాంగ్రెసు, సోంపేట సమితి అధ్యక్షులు శ్రీ గన్ని పద్మనాభరావు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

"వర్షాభావంవల్ల ఈ తాలూకాలో అధిక భాగం భూమిలో నాట్లు పడలేదు. కొద్ది భాగంలో నాట్లువేసినా వర్షంలేదు లేని కారణంగా పైర్లు వాడి, ఎండిపోతున్నాయి.

"చెరువులు కూడా చాలాభాగం ఎండిపోయాయి. కరువు పరిస్థితులు ఈ ప్రాంతంలో పూర్తిగా నెలకొన్నాయి. రైతులు, వ్యవసాయ దారులస్థితి దారుణంగా వున్నది. పనిపాటలులేక పోవడంవల్ల వ్యవసాయ కూలీలకు జీవన భృతికి కూడా సంపాదించుకొనలేని గడ్డు పరిస్థితులు ఉత్పన్నమైనాయి.

"ఇటువంటి గడ్డు పరిస్థితులలో ప్రభుత్వం, వారికి పనిజూపి, అదుకోవలసింది. తీవ్రపరిస్థితి నెలకొనగలదు కనుక, ప్రభుత్వం ఈ విషయంలో సత్వర చర్యలు గైకొనాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

పొట్లిపహాడీలో మధ్యాహ్న భోజన కార్యక్రమం ప్రారంభం

సూర్యాపేట, సెప్టెంబర్ 6—సూర్యాపేట సమితికి చెందిన పొట్లిపహాడీ గ్రామములో, ఉచిత మధ్యాహ్న భోజన కార్యక్రమానికి శ్రీ జి మట్టారెడ్డి (సమితి ఉపాధ్యక్షులు) అధ్యక్షతను. శ్రీ రౌతు రాజేశ్వరరావు జిల్లాపరిషత్తు ఉపాధ్యక్షులు) ప్రారంభోత్సవంచేశారు. ఇటువంటి పథకాన్ని సద్వినియోగపరచుకోవాలని ఆయన ఈ సందర్భంలో ఉద్బోధించారు.

శ్రీ జానకిరాంరెడ్డి (గ్రామ పంచాయతి అధ్యక్షులు) గారి కృతజ్ఞతాభివందనాలతో, సమావేశంముగిసింది.

వివాహ మహోత్సవం

హైదరాబాద్, సెప్టెంబర్ 6—శ్రీ కంటిపూడి జానకిరామ్‌గారి కుమారుడు శ్రీ పద్మనాభయ్య (బి. ఏ. యస్)కు, సామర్లకోట వాస్తవ్యులు కీర్తిశేషులు యార్లగడ్డ అక్కరాజుగారి కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి సత్యవతిదేవి విచ్చి. సామర్లకోటలో గత నెల 24 వ తేదీన వివాహం జరిపారు. వివాహానికి బంధుమిత్రులు, జిల్లా ప్రముఖులు పలువురు విచ్చేశారు. అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు కొందరు, శుభసందేశాలను పంపారు. హృషీకేశం నుంచి మహామండలేశ్వర శ్రీ శివానంద స్వాములవారు, వధూవరులకు ఆశీర్వాదాన ప్రసాదాన్ని పంపించారు. వివాహానంతరం కాకినాడలో, సూర్యకళామందిరంలో జరిగిన విందుకు అనేకమంది ప్రముఖులు వచ్చారు.

26 వ తేదీన రాయవరంలో శ్రీయుతులు వుండవల్లి సత్యనారాయణ, రెమ్మలపూడి సుబ్బారావు, ముళ్ళపూడి సూర్యారావు వధూవరులకు అల్పాహారవిందు చేశారు.

ఒక్క సీసా, అనేక చికిత్సలు!

SLOAN'S LINIMENT

FOR EXTERNAL USE ONLY

TRADE MARK

KILLS PAIN

Dabar Chloan

Manufactured in India by MARTIN & HARRIS (PRIVATE) LTD., 1 & 2, Ashutosh Mukherjee Road, Calcutta 20.

Made under licence by STANDARD LABORATORIES INC.

DIRECTIONS: Apply the liniment liberally with a soft flannel cloth

[illegible]

వర్గీకృత ప్రకటన

బెందరు నోటీసు

ఏలూరు మునిసిపాలిటీ

ఈ క్రింది పనికై ఏలూరు మున్సిపల్ కమిషనర్ గారిచే 20-9-62 వ తేదీ సాయంకాలం 4 గంటల వరకు సీల్డు టెండర్లు తీసికొనబడును. టెండరు డాక్యుమెంట్లు, మున్సిపల్ ఇంజనీరుగారి కార్యాలయంలో, ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును. టెండర్ల డాక్యుమెంట్లు 18-9-62 తేదీ వరకు (ఆ రోజు కూడ) అమ్మబడును.

పని పేరు : ఎన్.ఇ.ఎస్ డి.ఎం.హెచ్. స్కూలు భవనం నిర్మాణం.

అంచనా ఖరీదు : రు. 1,05,000/-

ఎర్నెస్ట్ డిపాజిట్ : రు. 5,250/-

టెండరు డాక్యుమెంట్ల ఖరీదు: రు 15/-

ఏలూరు. 1-9-62. ప్రేమ్ చంద్, మున్సిపల్ కమిషనర్.

ప్రకటన

ది 1-9-62 నుంచి విజయవాడలో తమ స్వంత వ్యవస్థతో మా "ఆంధ్రజ్యోతి" దినపత్రికను అమ్ముటకు M/s సువర్ణ ఏజన్సీస్‌వారిని ఏజెంట్లుగా నియమించడమైనది.

సర్క్యులేషన్ మేనేజరు. "ఆంధ్రజ్యోతి"

ఆకాశవాణి

శనివారం, సెప్టెంబర్ 8

(శక 1884 భాద్రపద 13)

విజయవాడ

347.1 మీ. (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తి రంజని : శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం : ఎం. ఎస్. సుబ్బులక్ష్మి, బృందం: 6-55 ప్రసార తరంగిణి: 7-00 తెలుగులో వార్తలు. 7-15 సంగీత శిక్షణ. 7-30 వి ఎల్. జానకిరామ్ : వీణ, పుల్లాలపేరి సోమయాజులు : వయోలిన్. 8 00 రేడియో న్యూస్‌రీల్, 8-45 హైదరాబాద్ ఎ వలె. 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 శిల్ప శపథం (తిరువతి వెంకటకవుల పాండవ విజయమునుండి ఒక ఘట్టము). 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం : ఎమ్ ఎమ్ దండపాణి దేశికర్ (ఢిల్లీనుంచి రిలే). 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - ఎ

405 . 4 మీ. (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని (విజయవాడ నుంచి రిలే). 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుంచి రిలే), 7-30 విజయవాడ ఎ వలె, 8-00 ఆంగ్లమున వార్తలు. 8-30 బృందగానం, మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 పనితాజీ (విజయవాడనుంచి రిలే). 1-30 రేడియో కళాశాల - విశ్వవిద్యాలయాలకు ; చరిత్ర పరిశోధన - చిలుకూరి వీరభద్రరావుగారి కృషి (ప్రసంగము) : ఆదిరాజు వీరభద్రరావు, 1-50 తెలుగులో వార్తలు. 2-00 హైదరాబాద్ బి వలె, 3-00 బాలానందం : పిల్లల కార్యక్రమం. సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం : స్వాతంత్ర వీరుడు - దేశింగురాజు (నాటిక), 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 సంస్కృతము - జాతీయ సమైక్యత : ఎమ్. వసంతలక్ష్మిగారి ఆంగ్ల ప్రసంగము నకు తెలుగు, 7-40 ఫిల్మ్ సంగీతము, 8-00 వి. ఎల్. జానకిరామ్ : వీణ, పుల్లాలపేరి సోమయాజులు : వయోలిన్. 8 30 రేడియో న్యూస్‌రీల్, 8-45 హైదరాబాద్ ఎ వలె. 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 శిల్ప శపథం (తిరువతి వెంకటకవుల పాండవ విజయమునుండి ఒక ఘట్టము). 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం : ఎమ్ ఎమ్ దండపాణి దేశికర్ (ఢిల్లీనుంచి రిలే). 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

60 . 12 మీ. (4,990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-00 హైదరాబాద్ ఎ వలె, మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 వి. సరస్వతి : వీణ, 12-30 హైదరాబాద్ ఎ వలె, 3-30 హైదరాబాద్ ఎ వలె, సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 హైదరాబాద్ ఎ వలె, 8-00 రాగాలాపన : ఎన్. ఎస్ శ్రీనివాసన్ : వేణువు, 8-15 హైదరాబాద్ ఎ వలె, 9-15 నాటిక (విజయవాడ నుంచి రిలే), 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ

416 . 7 మీ. (720 కిలోసై)

ఉ॥ 6-45 మంగళగానం, 7-30 ఎ నారాయణ అయ్యర్ : గోటువాద్యం. 8-00 మధురగీతం. మ॥ 1-00 కదంబం, 1-30 గానమంజరి 1-50 గీతమంజరి, 2-10 వయోలిన్ యుగళం : విలయ విద్వాంసులు. 2-30 డాన్సనీ రంగనాథన్. సా॥ 5-30 ఎ టి.పి. సంతానం, ఎ.ఎస్ ఆర్. గోవిందన్. 7-30 రాజా పుష్పవనం, 8-00 వి. లలిత : వీణ, 8-30 రేడియో న్యూస్‌రీల్, 8-40 వాద్యస గీతం, 8-45 వ్యాగోస్టి 9-00 టి. ఎన్. కృష్ణన్. మణి : వయోలిన్. 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం : ఎమ్. ఎమ్. దండపాణి దేశికర్ (ఢిల్లీనుంచి రిలే). 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211 . 3 మీ. (1,420 కిలోసై)

ఉ॥ 6-45 మద్రాస్ ఎ వలె, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సుప్రభాతం, 7-30 మద్రాస్ ఎ వలె, 8-00 ఆంగ్లమున వార్తలు మ॥ 1-00 మద్రాస్ ఎ వలె, 1-30 ఆంగ్లమున వార్తలు, 1-40 గీతమంజరి, 1-50 తెలుగులో వార్తలు, 2-00 మధురగీతం. 3-00 పిల్లలకు ప్రత్యేక కార్యక్రమం సా॥ 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం). 6-00 ఆంగ్లమున వార్తలు. 6-20 పి ఎస్. అనంతరామన్ : వయోలిన్, 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతమాల. 8-10 మద్రాస్ ఎ వలె, 8-30 టి. కె. రామస్వామి, 9-00 ఆంగ్లమున వార్తలు, 9 15 ఆం

ధరవరలు

బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబరు 6—

విజయవాడలో :	
బంగారం పోల్లా (10 గ్రాములు)	128-00
.. మూసా	127-75
నవరన్	101-5
వెండి 1 కి॥ గ్రా॥	216-00
.. 10 గ్రా॥	2-25
మద్రాసులో : బంగారం రెడి	130-00
ఫార్వర్డ్	128 00
నవరన్	100-00
వెండి 1 కి 11 గ్రా	223-50
వెండి 10 గ్రా	2-30
కలకత్తాలో : వెండి రెడి	218-00
వెండి ఫార్వర్డ్	218-30
నవరన్	100-00
బొంబాయిలో : బంగారం రెడి	126-95
ఫార్వర్డ్	126-70
నవరన్	98-00
వెండి రెడి	219-60
ఫార్వర్డ్	219-90

బొంబాయి మార్కెట్

ఆముదం	167-00
వేరుశనగ	248-50
అవిసెగింజలు	40-12
వత్తిగింజలు	103 50

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో కొత్తవి	170-00
పాతవి	204-00
రాజమండ్రిలో కొత్తవి	150-00
పాతవి	170-00
అమలాపురంలో : కొత్తవి వెయ్యి	155-00
పండువి ..	178-00
పాలకొల్లులో	180-00

అంబాజీపేట కురిడీకాయ ధరలు

గండేరా (1000 కి)	273-00
గండేరా చిప్పకాయ	227-00
పడగటా ..	265-00

గోతాముల ధరలు

గోతాములు 100 కి : డి.డబ్ల్యు.	133 00
ఫార్వర్డ్ సెప్టెంబర్	114-50
చారవంతులు 100 కి :	110-50

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, సెప్టెంబర్ 6—విజయవాడ వ్యవసాయ మార్కెటింగ్ ఆఫీసరు నేడు అందజేసిన ఉత్పత్తిదారులనుంచి కొను గోలుచేయు లోకు ధరలు: (ఒక క్వింటాల్: 100 కిలో గ్రాములు, లేక 220½ పౌములు)

ధాన్యం

నంబర్లు : విజయవాడ	44-94
.. కాకినాడ	43-61
అక్కుళ్ళు : విజయవాడ	37-87
.. తాడేపల్లిగూడెం	36-84
.. కాకినాడ	38-80
.. అమదాలవలస	39-39
వస్త్రకృష్ణకాటుకలు : తాడేపల్లిగూడెం	40-13
వన్నాలు : అమదాలవలస	40-00
మొలగొలుకులు : నెల్లూరు	43-53

మిల్లు బియ్యం

వన్నాలు : విజయవాడ	64-06
.. అమదాలవలస	63-63
అక్కుళ్ళు : విజయవాడ	58-44
.. తాడేపల్లిగూడెం	58-11
.. కాకినాడ	58 27
.. అమదాలవలస	60-22
వస్త్రకృష్ణకాటుకలు : తాడేపల్లిగూడెం	66-22
నంబర్లు : కాకినాడ	70-66
.. చిత్తూరు	76-98
మొలగొలుకులు : నెల్లూరు	70-50

వేరుశనగ

కాయలు : విజయవాడ	61-12
.. నంద్యాల	70-00
.. ఆదోని	69-67
.. విజయనగరం	68-62
పప్పు : విజయవాడ	86.06
.. నంద్యాల	93-75
.. ఆదోని	89-50
.. విజయనగరం	88-48
నూనె : విజయవాడ	191-25
.. నంద్యాల	182-50
.. ఆదోని	182-20
.. విజయనగరం	180.00

అపరాలు

కందులు: విజయవాడ	51-50
.. గుంటూరు	54.06
.. అమదాలవలస	45-16
మినుములు : విజయవాడ	84-00
.. గుంటూరు	69 56
.. అమదాలవలస	73 12
పెసలు : విజయవాడ కొత్తవి	48 00
.. గుంటూరు పల్లవి	55 00
.. అమదాలవలస	51 04
శనగలు : విజయవాడ	46 00

బెల్లం

మొదటిరకం. అనకాపల్లి :	70-00
మూడవరకం, ..	63-70
మొదటిరకం, చిత్తూరు	61.00
మూడవరకం, ..	52.33

టీ పప్పు

టీపాలెంలో : అమెరికన్ రకం	488 63
.. జేనాకి	499 09
.. జట్టు	395 50
.. సుత్కులు	309 08

"స్కూళ్లలో బోధనా పరికరాల కొరతను తొలగించాలి"

కృష్ణాజిల్లా పరిషత్తు నివేదికపై ప్రదేశ్ ప్రభుత్వం సమీక్షలో వివరణ

బందరు, సెప్టెంబర్ 6— కృష్ణా జిల్లా పరిషత్తు 1960 - 61 సంవత్సరపు పరిపాలనా నివేదికపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమీక్షను ఇటీవల జరిగిన జిల్లా పరిషత్తు సమావేశంలో ఏకాగ్ర చేశారు. సమావేశానికి చైర్మన్ శ్రీ మాగంటి అంకిరీడు అధ్యక్షత వహించారు.

కొన్ని పంచాయతీ సమితులకు బడ్జెట్లు మంజూరును నంపే విషయంలో పరిషత్తు రెండునుంచి నాలుగు మాసాలవరకు వ్యవధి తీసుకొన్నదని. ఈ విషయంలో జాప్యాలను తగ్గించాలని ఆ సమీక్షలో వివరించబడింది.

తృతీయ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేనాటికి మంచినీటి సౌకర్యాలులేని గ్రామమే వుండకూడదని ప్రభుత్వం అభిప్రాయాన్ని సమీక్ష స్పష్టపరచింది.

వివిధ అభివృద్ధి, సాంఘిక సంక్షేమ కార్యక్రమాలలో ప్రజల పాలుపైననే పంచాయతీ రాజ్య విజయం ఆధారపడి వుంటుందనికూడా తెలియజేయబడింది.

ప్రాథమిక విద్య విషయంలో స్కూల్‌కు వెళ్ళేవయస్సుగల పిల్లలకు ఇంకా అనేక నదుపాయాలను కలిగించాలని. పాఠశాలల భవనాలకు తగిన వసతి ధన సహాయం లభించడానికి ప్రజలలో అధిక ప్రోత్సాహాన్ని కలిగించాలని సమీక్షలో తెలిపారు.

ఉన్నత పాఠశాలల విషయంలో ఫర్నిచర్, పరికరాలు, పటాలు మొదలైనవి దాదాపు అన్ని పాఠశాలల్లోను లేవని, బోధనా పరికరాల సరఫరా విషయంలో పరిషత్తు తగిన ఏర్పాట్లు చేయాలని కూడా సమీక్షలో వివరించబడింది.

పరిషత్తు నిర్వహణక్రిందనున్న రోడ్ల పరిస్థితిని మెరుగుపరచవలసిన అవసరమున్నదని, పరిషత్తు, స్థాయీ సంఘాల సభ్యులు సక్రమంగా సమావేశాలకు హాజరు కావాలని ప్రభుత్వం వివరించింది.

తాడేపల్లి గూడెంలో శ్రీ కపర్దీకి వీడ్కోలు

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 6— శ్రీ ఎం. వి. ఎస్. కపర్దీ గౌరవార్థం ఈ నెల నాల్గవ తేదీన స్థానిక కమ్యూనిస్టు కమిటీ. ఆర్. టి సి. ఉద్యోగులు. మునిసిపల్ పనివారు, రిక్షావారు, హోటల్ పనివారల సంఘాలు తేనీటి విందు ఏర్పాటు చేశారు. రష్యా కార్మిక సంఘాల కేంద్ర సంఘం ఆహ్వానంపై శ్రీ కపర్దీ మాస్కో వెళ్ళనున్న సందర్భంలో ఈ వీడ్కోలు విందు చేశారు. వర్తకుల సంఘం అధ్యక్షులు శ్రీ ఎం. సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

శ్రీ ఎం. నరసింహారావు తదితరులు ప్రసంగించారు. శ్రీ కపర్దీ ఉచిత రీతిని సమాధానం చెప్పారు.

ఎరువుల వ్యాపారులు, ఇతర వర్తకులు ధనసూరవంలో ఆయనకు బహుమతు లిచ్చారు. ఆర్. టి. సి. ఉద్యోగులు శ్రీ కపర్దీకి ఇచ్చే నిమిత్తం 500 రూపాయలు వసూలు చేశారు.

మునగపాక యువజన మందిరం

మునగపాక, సెప్టెంబర్ 6— విశాఖపట్టణం జిల్లా. అనకాపల్లి తాలూకా, మునగపాక గ్రామీణ యువజన మందిరం సర్వసభ్య సమావేశం అధ్యక్షులు శ్రీ గోగుల వెంకటసత్యనారాయణగారి అధ్యక్షతన ఇటీవల జరిగింది.

ఆట వస్తువులు, దిన, వారపత్రికలు చెప్పించడానికి సమావేశం తీర్మానించింది.

మందిరాన్ని రిజిస్టర్ చేయడానికి తీర్మానిస్తూ, ఈ దిగువ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు : శ్రీ గోగుల వెంకటసత్యనారాయణ, ఉపాధ్యక్షులు ; శ్రీ కాకి అప్పారావు, కార్యదర్శి : శ్రీ పెంటకోట జోగినాయుడు, సహాయ కార్యదర్శి : శ్రీ ఆదారి పోలయ్య, కోశాధికారి : శ్రీ కోరిమిల్లి దేవరాజు, క్రీడాధికారి : శ్రీ పరిగొండ విశ్వేశ్వరరావు, అగ్రికల్చరల్ కీపరు : శ్రీ దొడ్డేడ అప్పలనాయుడు, శ్రీ దాడి వెంకట అప్పారావు, శ్రీ మొతికా ఏరభద్రుడు.

మిర్చి

మిర్చి దేశవాళీ గుంటూరులో :	225-00
.. ఎ. 2 రకం ..	210-00
.. తర్లరకం ..	225.00

నెయ్యి

గుంటూరులో:	600-00

విమ్మకాయలు

విజయవాడలో 1000 కి రు. 5-00 నుంచి రు 14-00

పసుపు

దుగ్గిరాలలో కొమ్ములు	151 50
కాస్పూరు	153-00
కడపలో కొమ్ములు	154-00
దుంపలు	142-0

జనపనార

విజయనగరం మొదటిరకం	61-62
.. రెండవరకం	57-6
.. మూడవరకం	52.25
అమదాలవలస : మొదటిరకం	56-00
.. రెండవరకం	53 33
.. మూడవరకం	50-66



ఇటీవల విజయనగరంలో రోటరీ గవర్నర్ శ్రీ మద్ది సుదర్శనం 80 వేల రూపాయల విలువగల మందులను పంచుతున్నప్పటి చిత్రం

సత్తెనపల్లిలో పోస్టల్ ఉద్యోగుల సమావేశం

సత్తెనపల్లి, సెప్టెంబర్ 6— ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయీస్ (పోస్టుమెన్ క్లాసు 4, ఇ. డి. ఉద్యోగుల) సంఘం, సత్తెనపల్లి బ్రాంచి సర్వసభ్య సమావేశం ఈ నెల రెండవ తేదీన, సత్తెనపల్లి సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి వెంకయ్యగారి అధ్యక్షతను సత్తెనపల్లి పోస్టాఫీసు ఆవరణలో జరిగింది. సుమారు 50 మంది సభ్యులు హాజరయ్యారు. ఇ. డి. కమిటీ రిపోర్టు సాధ్యమైనంత త్వరలో అమలు జరపాలని, ఇ. డి. కాండక్టు రూలు నెం6ను వెంటనే రద్దు చేయాలని, కొన్నిమరి విషయాలను చర్చించారు.

తరువాత ఈ క్రిందివారిని కార్యనిర్వాహక వర్గానికి ఎన్నుకొన్నారు : శ్రీ యుతులు ముప్పాళ్ళ ప్రభాకరరావు (అధ్యక్షులు) మంగెడ కామేశ్వరరావు (ఉపాధ్యక్షులు) డి. సత్యనారాయణ (బ్రాంచి కార్యదర్శి) కె. కోటేశ్వరరావు జి. హనుమంతయ్య, కె. హనుమంతరావు, షేక్ మస్తాన్ సాహెబ్ మరి అయిదుగురు కార్యవర్గ సభ్యులుగాను ఏకగ్రీవంగా ఎన్నుకొనబడినారు. షేక్ కమాల్ మహబూబ్, యం. ప్రభాకరరావు, జి, హెచ్. సోమయ్యగార్లు ఉపన్యసించారు. శ్రీ డి. సత్యనారాయణ అంత్యోపన్యాసంతో సభ ముగిసింది.

ప్రముఖ న్యాయవాది శ్రీ వడ్లమూడి వేంకట నరసింహారావు మృతి

బాపట్ల, సెప్టెంబరు 6—స్థానిక ప్రముఖ న్యాయవాది, శ్రీ వడ్లమూడి వేంకట నరసింహారావు పంటుకుగారు, గత రెండవ తేదీన తమ 65 వ యేట, భార్య, ఒక కుమార్తె, ముగ్గురు కుమార్తెలను విడచి, మృతిచెందారు. వీరు కొంతకాలం, బాపట్ల బ్యాంకి అధ్యక్షులుగను, న్యాయవాది సంఘం అధ్యక్షులుగను, పనిచేశారు. శ్రీ వడ్లమూడి సీతారామారావు (అడ్వకేటు) వీరి ఏకైక పుత్రులునూ ఆంధ్ర దేశప్రముఖ నటకులు శ్రీ బందాకనక లింగేశ్వరరావుగారి సతీమణి, విదేశవ్యవహారాల శాఖాధ్యోగి, (న్యూఢిల్లీ) శ్రీ కోటంరాజు ప్రతాప్‌గారి సతీమణి, బెంగుళూరు వాస్తవ్యులు. యిన్‌కంటాక్సు శాఖాధ్యోగిని శ్రీ యం. ప్రభాకర్‌గారి సతీమణి వీరికుమార్తెలే. కీర్తిశేషులు కోటంరాజు రామారావుగారు. వీరికి ఆప్తమిత్రులు విద్యాధికులు వీరికి బంధువర్గపు సానుభూతిగల న్యాయవాది సంఘం, జాతీయకళామందిర్, పదిమంది సంస్థలు సంతాపతీర్మానాలు చేశాయి.

పెదకూరపాడు, సెప్టెంబర్ 6— గుంటూరు జిల్లా పెదకూరపాడుకు పైలు దూరంలో మొన్న మూడవ తేదీన పిడుగు పడి, పంటచొప్పు మేడాము కాలిపోయింది. పక్క పొలంలో రైతులు పనిచేస్తున్నారు. అయితే, ఎవరికీ ప్రమాదం జరగలేదు.

ఏజెన్సీ ప్రాంతాలలో తపాలాసౌకర్యాలు విస్తరణ

భద్రాచలం డివిజన్‌లో ఈ ఏడు కొత్తగా 13 పోస్టాఫీసులు ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, సెప్టెంబర్ 6—భద్రాచలం డివిజన్‌లోని ఏజన్సీప్రాంతాలలో ఈ ఏడాది (1962–63 సంవత్సరం) కొత్తగా 13 బ్రాంచి పోస్టాఫీసులను ప్రారంభించనున్నట్టు, ఇక్కడ ఒక అధికారి వివరించారు.

ఈ 13పోస్టాఫీసులలో అప్పుడే గుండల, సీతారామపురంలలో రెండింటిని నెలకొల్పారు. మిగిలిన గ్రామాలలో త్వరలో వీటిని ప్రారంభిస్తారు.

మిగతా పదకొండు గ్రామాలు ఇవి: అబిదెర్ల, చట్టి, కూటూరు, అర్కూడు, మరిగూడెం, టేకుబాక్, గొరవరంకాలనీ. ఆర్. కొత్తగూడెం, లిగ్గిపురం, కొత్తూరు, ఈదర.

ఏలూరు కూరగాయల వర్తకుల సంఘం

ఏలూరు, సెప్టెంబర్. 6— ఏలూరు రిటెయిల్ వెజిటబుల్ మర్చంట్సు అసోసియేషన్ సర్వసభ్య సమావేశం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరిగింది

నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు: ప్రెసిడెంటు: శ్రీ దారపు సూర్యనారాయణ, వైస్ ప్రెసిడెంటు శ్రీ పురంసిద్దయ్య, కార్యదర్శి: శ్రీవసుపునేటి వెంకటరత్నం, సహాయ కార్యదర్శి: శ్రీ కట్టానాగభూషణం. కోశాధిపతి: శ్రీ మావూరి జంగారయ్య, మరి నలుగురు కార్య వర్గ సభ్యులను కూడా ఎన్నుకొన్నారు.

సంఘాన్ని రిజిష్టర్ చేయించడానికి,అందుకుగాను ఖర్చులను ఆమోదిస్తూ తీర్మానించారు.

ఏలూరు పట్టణ ఉపాధ్యాయ సంఘం

ఏలూరు, సెప్టెంబర్ 6—ఏలూరు పట్టణ ఉపాధ్యాయ సంఘం సర్వ సభ్య సమావేశం థియోసాఫికల్ ట్రెయినింగ్ స్కూల్‌లో జరిగింది.

సభకు శ్రీ జె. వెంకట్రావు అధ్యక్షత వహించారు. పట్టణ ఉపాధ్యాయ సంఘానికి ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా శ్రీ డి. ఎస్. సుబ్రమణ్యం. ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు చోప్పుల వెంకట్రావు బి వి. సుబ్బయ్య; ప్రధాన కార్యదర్శిగా శ్రీ నోరి రామశర్మ, సహాయ కార్యదర్శులుగా శ్రీయుతులు పి. శ్రీ రామమూర్తి, మెహెక్. పి. నాగభూషణం, మరి 8 మంది కార్యవర్గ సభ్యులుగాను ఎన్నికైనారు.

మహబూబాబాద్ మునిసిపల్ ఎన్నికలు

అప్పుడే సన్నాహాలు ప్రారంభం

మహబూబాబాద్, సెప్టెంబర్ 6—మహబూబాబాద్ పట్టణం మునిసిపల్ ఎన్నికల సన్నాహాలు తీరుగా జరుగుతున్నవి. ఎన్నికలకు వ్యవధి ఇంకా రెండు నెలలున్నప్పటికి హడావుడి మాత్రంతారంభమైనది. కాంగ్రెస్, పట్టణ అభివృద్ధి సమితి, కమ్యూనిస్టు, స్వతంత్ర అభ్యర్థులకు తీవ్రంగా పోటీ జరిగే సూచన లున్నవి.

ఈసారి మునిసిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీకి కొద్ది మెజారిటీ రావచ్చునని ప్రజలు అనుకొంటున్నారు. మొత్తం వార్డులు పదిహేను. స్వాతంత్ర్యం విడచ మునిసిపల్ ఎన్నికలు ఒక్కసారే జరిగినవి. కొందరు పాత కాంగ్రెస్ కార్యకర్తలకు సీట్లు దొరికే సూచనలు లేనందున నిరుత్సాహం కనపడుతున్నారు.

మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు తాత్కాలిక అధ్యక్షుడుగా శ్రీ మహమ్మద్ అలీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు చిత్రదుర్గ వార్త.

మదరాసులో త్యాగరాజ గాన సభలు

మద్రాసు, సెప్టెంబర్ 6—ఈ నెల 1 వ తేదీన మదరాసు శ్రీ త్యాగరాజ నగర్‌లో శ్రీ మేకా రామచంద్ర అప్పారావు (ఉయ్యూరు) జమిందారు గారి త్యాగరాజ మందిరంలో త్యాగరాజ గానసభలు ప్రారంభమైనాయి. సదస్యులకు, గాయకులకు, శ్రీ అప్పారావు స్వాగతం చెప్పారు.

సభా ప్రారంభంలో శ్రీ దాసరి లక్ష్మణకవి (విశాఖపురం) దైవ ప్రార్థన చేశారు శ్రీ నేదునూరి కృష్ణమూర్తి (విశాఖపురం) గాత్రం. శ్రీ అన్నవరపు రామస్వామి (విజయవాడ) వైలిన్, శ్రీ కోయంబత్తూరు రామస్వామి (మదరాసు) మృదంగం శ్రీ గుంటుపల్లి కృష్ణమూర్తి (తెనాలి) కంజిర వాద్యాలతో శ్రోతలను ఆనందపరిచారు శ్రీ బుగ్గా పాపయ్య శాస్త్రి (రాజమండ్రి) గాయకుల విశిష్టతను తెలియపరుస్తూ వందన సమర్పణ చేశారు ఈ సభకు పురప్రముఖులే గాక, సభా కార్యకర్తలు, సంగీత విద్వాంసులు మొదలగువారు చాలామంది విచ్చేశారు.

2 వ తేదీన శ్రీ చల్లా కృష్ణమూర్తిశాస్త్రి (రాజమండ్రి) గాత్రం, శ్రీమతి మాలతి పద్మనాభరావు (హైదరాబాదు) గాత్రం, కుమారి కమల (కరైకుడి)వైలిన్, శ్రీనివాసన్, మృదంగం, కె. బాలయ్యాంగారి మృదంగం అండ్ మోర్సింగు, వాద్యములతో కచేరీ జరిపారు. శ్రీ దాసరి లక్ష్మణకవి వందన సమర్పణ చేశారు.

ఉయ్యూరులో జూనియర్ హిందీ పండిట్స్ శిక్షణకు ప్రారంభోత్సవం

ఉయ్యూరు, సెప్టెంబర్ 6— స్థానిక హిందీ ప్రేమీమండలి అధ్యక్షులు డాక్టర్ కె. రంగారావు "జూనియర్ హిందీపండిట్స్ ట్రయినింగ్ కాలేజీ" కి ఇక్కడి ప్రారంభోత్సవం చేశారు. యడవల్లి శ్రీరామమూర్తి, పట్నాపడుల మృత్యుంజయ శర్మ గారల జాతీయ భాషాప్రచార ఆవశ్యకతను గురించి మాట్లాడారు. శ్రీ మూర్తి గంగాధరశాస్త్రి (ప్రిన్సిపాలు, జూనియర్ హిందీ పండిట్స్ ట్రయినింగ్ కాలేజ ఉయ్యూరు) విద్యార్థులు శిక్షణాలయమునే క్రమశిక్షణ, ఉత్తమ చరితను అలవర్చుకొన వలెనని అన్నారు. విద్యార్థుల "జనగణమన" ప్రార్థనతో సభ ముగిసింది.

ఆకాశవాణి

శనివారం, సెప్టెంబర్ 8

(శక 1884 భాద్రపద 13)

విజయవాడ

384.1 మీ. (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తి రంజని : శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం; ఎం. ఎస్. సుబ్బులక్ష్మి, బృందం: 6-55 ప్రసార తరంగిణి: 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ, 7-30 వి ఎల్. జానకిరామ్ : వీణ, పుల్లెలపేరి సోమయాజులు : వయొలిన్, 8-00 అంగ్లమున వార్తలు, మ॥ 11-30 రాష్ట్రగానము. 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుంచి రిలే), 12-10 వాద్యసంగీతం, 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుంచి రిలే), 1-00 వనితావాణి: స్త్రీల కార్యక్రమం, 1-30 విశ్వవిద్యాలయాలకు (హైదరాబాద్ నుంచి రిలే), 1-50 తెలుగులో వార్తలు, 2 00 బొమ్మరిల్లు : పిల్లల కార్యక్రమం. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం: స్వాతంత్ర వీరుడు - దేశింగురాజు (నాటిక), 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 సంస్కృతము - జాతీయ సమైక్యత : ఎమ్. పతంజలిశాస్త్రిగారి ఆంగ్ల ప్రసంగము నకు తెలుగు, 7-40 ఫిల్మ్ సంగీతము, 8-00 వి. ఎల్. జానకిరామ్ : వీణ, పుల్లెల పేరి సోమయాజులు : వయొలిన్, 8 30 రేడియో న్యూస్‌రీల్, 8-45 హైదరాబాద్ ఎ వలె, 9-00 అంగ్లమున వార్తలు, 9-15 శిల్ప శతభం (తిరుపతి వెంకటకవుల పాండవ విజయమునుండి ఒక ఘట్టము). 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం : ఎమ్ ఎమ్ దండపాణి దేశికర్ (ఢిల్లీనుంచి రిలే), 11-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - ఎ

405 - 4 మీ. (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని (విజయవాడ నుంచి రిలే), 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుంచి రిలే), 7-30 విజయవాడ ఎ వలె, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-30 బృందగానం, మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 వనితావాణి (విజయవాడనుంచి రిలే). 1-30 రేడియో కళాశాల - విశ్వవిద్యాలయాలకు ; చరిత్ర పరిశోధన - చిలుకూరి వీరభద్రరావుగారి కృషి (ప్రసంగము) : ఆదిరాజు వీరభద్రరావు, 1-50 తెలుగులో వార్తలు, 2-00 హైదరాబాద్ ఎ వలె, 3-00 బాలానందం : పిల్లల కార్యక్రమం. సా॥ 6 00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ప్రసంగం (విజయవాడ నుంచి రిలే). 8-15 ఆంగ్లంలో ప్రసంగం, 8-30 రేడియో న్యూస్‌రీల్. 8-45 చెప్పుకోదగ్గ వార్తలు - వార్తాసమీక్ష. 9-00 ఆంగ్లమున వార్తలు, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం: ఎమ్. ఎమ్. దండపాణి దేశికర్ (ఢిల్లీనుంచి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

హైదరాబాద్ - బి

60 . 12 మీ. (4,990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-00 హైదరాబాద్ ఎ వలె, మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 వి. సరస్వతి : వీణ. 12-30 హైదరాబాద్ ఎ వలె. 3-30 హైదరాబాద్ ఎ వలె, సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 హైదరాబాద్ ఎ వలె, 8-00 రాగాలాపన : ఎస్. ఎస్ శ్రీనివాస్ : వేణువు, 8-15 హైదరాబాద్ ఎ వలె, 9-15 నాటిక (విజయవాడ నుంచి రిలే), 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ

416 . 7 మీ. (720 కిలోసై)

ఉ॥ 6-45 మంగళగానం, 7-30 ఎ నారాయణ అయ్యర్ : గోటువాద్యం. 8-00 మధురగీతం. మ॥ 1-00 కదంబం, 1-30 గానమంజరి 1-50 గీతమంజరి, 2-10 వయొలిన్ యుగళం : నిలయ విద్వాంసులు, 2-30 జాన్సనీ రంగనాథన్. సా॥ 5-30 ఎ టి పి. సంతానం, ఎ.ఎస్ ఆర్. గోవిందన్, 7-30 రాజా పుష్పవనం. 8-00 వి. లలిత : వీణ, 8-30 రేడియో న్యూస్‌రీల్, 8-40 వాద్యస గీతం. 8-45 వ్యాగోస్టీ 9-00 టి. ఎన్. కృష్ణన్. మణి : వయొలిన్. 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం : ఎమ్. ఎమ్. దండపాణి దేశికర్ (ఢిల్లీనుంచి రిలే). 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211 . 3 మీ. (1,420 కిలోసై)

ఉ॥ 6-45 మద్రాస్ ఎ వలె, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సుప్రభాతం, 7-30 మద్రాస్ ఎ వలె, 8-00 ఆంగ్లమున వార్తలు మ॥ 1.00 మద్రాస్ ఎ వలె, 1-30 ఆంగ్లమున వార్తలు, 1-40 గీతమంజరి, 1-50 తెలుగులో వార్తలు, 2-00 మధురగీతం. 3-00 పిల్లలకు ప్రత్యేక కార్యక్రమం సా॥ 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం). 6-00 ఆంగ్లమున వార్తలు, 6-20 పి ఎస్. అనంతరామన్ : వయొలిన్, 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతమాల, 8-10 మద్రాస్ ఎ వలె, 8-30 టి. కె. రామస్వామి, 9-00 ఆంగ్లమున వార్తలు, 9 15 ఆంగ్లంలో ప్రసంగం, 9-30 పాశ్చాత్య సంగీతం. ఆంగ్లమున వార్తలు, 9 15 ఆంగ్లంలో ప్రసంగం, 11-00 ప్రసార సమాప్తి.

పల్లెలు : బస్తీలు

కిర్లంపూడి : కిర్లంపూడి హరిజనవాడలో ఇటీవల పెద్దాపురం పంచాయతీ సమితి ఆధ్వర్యాన హరిజన దినోత్సవం జరుపబడింది. హరిజనవాడలో పంచాయతీ సమితి సిబ్బంది పారిశుధ్య కార్యక్రమాన్ని జరిపారు. పంచాయతీ సమితి ఆరోగ్యశాఖవారు మందులు పంచారు. హరిజన చేరిలోని చెరువుకు, మంచి నీళ్ళ బావికి క్లోరినేషన్ చేశారు. 82 మందికి కలరా నిరోధక సూది మందులు చేశారు. పాడుపడ్డ ఉద్యమ పెట్టెలు పంచిపెట్టారు. ఈ సందర్భంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు.

భద్రాచలం : వర్తకులలో వి ఎల్. దక్షిణ్. శ్రీ ఎన్. గంగారావు పరోపకార త్రిపాఠశాలను ప్రారంభించారు. పిల్లకు, పుస్తకాలు మొదలగునవి బ్లాక్‌వారు ఉచితంగా అందజేశారు.

లేయరుంట : గత ఆగస్టు 23 వ తేదీన లేయరుంట యాదవ సంఘ తరపున శ్రీ కృష్ణజయంతోత్సవం జరుపబడింది ఉదయం జండా వందనం జరపబడింది. అంతా శ్రీ కృష్ణపూజను ఆచరించారు. తర్వాత శ్రీ కృష్ణమూర్తి విగ్రహాన్ని ఊరేగించారు.

తోటపల్లి : కరీనగర్ జిల్లా తోటపల్లి మాధ్యమిక పాఠశాలలో ఇటీవల గ్రామసర్పంచ్ శ్రీ టి. జానకిరామారావుగారి ఆధ్వర్యాన మధ్యాహ్న భోజన కార్యక్రమం ప్రారంభింపబడింది. శ్రీయుతులు బి. తుళ్ళారావు, కె. గట్టారావు మొదలగువారు ఉపన్యసించారు. ఉపాధ్యాయులు శ్రీయుతులు పి. గంగారాం, కె. భూమయ్య, కె.వి. రాజిగారు మధ్యాహ్న భోజన ప్రాశస్త్యాన్ని గురించి తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ యస్. బ్రహ్మయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.



మదరాసులో త్యాగరాజ గాన సభలు

మద్రాసు, సెప్టెంబర్ 6—ఈ నెల 1 వ తేదీన మదరాసు శ్రీ త్యాగరాజ నగర్‌లో శ్రీ మేకా రామచంద్ర అప్పారావు (ఉయ్యూరు) జమిందారు గారి త్యాగరాజ మందిరంలో త్యాగరాజ గానసభలు ప్రారంభమైనాయి. సదస్యులకు, గాయకులకు, శ్రీ అప్పారావు స్వాగతం చెప్పారు.

సభా ప్రారంభంలో శ్రీ దాసరి లక్ష్మణకవి (విశాఖపురం) దైవ ప్రార్థన చేశారు శ్రీ నేదునూరి కృష్ణమూర్తి (విశాఖపురం) గాత్రం. శ్రీ అన్నవరపు రామస్వామి (విజయవాడ) వైలిన్, శ్రీ కోయంబత్తూరు రామస్వామి (మదరాసు) మృదంగం శ్రీ గుంటుపల్లి కృష్ణమూర్తి (తెనాలి) కంజిర వాద్యాలతో శ్రోతలను ఆనందపరిచారు శ్రీ బుగ్గా పాపయ్య శాస్త్రి (రాజమండ్రి) గాయకుల విశిష్టతను తెలియపరుస్తూ వందన సమర్పణ చేశారు ఈ సభకు పురప్రముఖులే గాక, సభా కార్యకర్తలు, సంగీత విద్వాంసులు మొదలగువారు చాలామంది విచ్చేశారు.

2 వ తేదీన శ్రీ చల్లా కృష్ణమూర్తిశాస్త్రి (రాజమండ్రి) గాత్రం, శ్రీమతి మాలతి పద్మనాభరావు (హైదరాబాదు) గాత్రం, కుమారి కమల (కరైకుడి)వైలిన్, శ్రీనివాసన్, మృదంగం, కె. బాలయ్యాంగారి మృదంగం అండ్ మోర్సింగు, వాద్యములతో కచేరీ జరిపారు. శ్రీ దాసరి లక్ష్మణకవి వందన సమర్పణ చేశారు.

ఉయ్యూరులో జూనియర్ హిందీ పండిట్స్

చర్మ పరిశ్రమలో ఆధునిక పద్ధతులు

ఎగుమతుల అభివృద్ధికై ప్రవేశపెట్టడం అవసరమని శ్రీ నిత్యానంద కనుంగో సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6— చర్మ వస్తువుల ఎగుమతిని పెంపొందింపజేయడానికి ఆ పరిశ్రమలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టవలసిన ఆవశ్యకత ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖలో మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

ఈ సందర్భంలో ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన ఎగుమతుల అభివృద్ధి పథకాన్ని రూపొందించినదని, దాని ననుసరించి వరిష్ఠ పరిచయతులు, చర్మవస్తువులు ఎగుమతి చేసేవారు, ఈ చర్మ పరిశ్రమకు అవసరమైన రసాయనిక వస్తువులు, ఇతర వరికరాలను మరింత సౌలభ్యంగా దిగుమతి చేసికొనడానికి అవకాశం లభిస్తుందని శ్రీ కనుంగో తెలియజేశారు.

పునర్నిర్మించిన చర్మపరిశ్రమ అభివృద్ధి సంఘం ప్రథమ సమావేశానికి ఆయన ప్రారంభోత్సవం చేస్తూ, ఈ పథకం కింద చర్మవస్తువుల ఎగుమతిదారుడు, తాము ఎగుమతి చేసిన వస్తువుల వెలలో నూటికి పదివంతులమేరకు, ఈ పరిశ్రమకు అవసరమైన వరికరాలు, రసాయనిక పదార్థాలు దిగుమతి చేసికొనవచ్చని చెప్పారు.

చర్మ పరిశ్రమాభివృద్ధికై చర్మ వస్తువుల ఉత్పత్తిచేసే సంస్థలకు లైసెన్సులు మంజూరు చేయడంలో ప్రాముఖ్యత నివ్వాలని కూడా ప్రభుత్వం నిశ్చయించిందని ఆయన తెలియజేశారు.

పశుల జీవన ప్రమాణం అధికమైన కారణంగా, దేశంలో చర్మ వస్తువులు, ముఖ్యంగా పాదరక్షలకు గిరాకీ హెచ్చిందని మంత్రి అన్నారు.

మూడవ పంచవర్ష ప్రణాళికా అంతానికి 14 కోట్ల జతల పాదరక్షలు ఉత్పత్తి చేయాలని తలపెట్టబడిందని ఆయన చెప్పారు.

చర్మ వస్తువులు మంచి విదేశీ మారక ద్రవ్యాన్ని కూడా సంపాదిస్తున్నవని, ఏటా చర్మ వస్తువుల ఎగుమతులవల్ల 28 కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం లభిస్తున్నదని శ్రీ కనుంగో తెలియజేశారు.

రెండవ పంచవర్ష ప్రణాళికలో 20 లక్షల పాదరక్షలు ఎగుమతి చేయాలన్న లక్ష్యం కాగా, మూడవ ప్రణాళికాంతానికి 50 లక్షల వరకు ఎగుమతి చేయాలని నిర్ణయించినట్టు ఆయన వివరించారు.

చర్మ వస్తువుల ఉత్పత్తిలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టడం వల్లనే, దేశంలో ప్రజలకు అవసరమైన మేరకు చర్మ వస్తువుల తయారీ సాధ్యం కాగలదని ఆయన చెప్పారు.

ప్రభుత్వం కొత్తగా రూపొందించిన ఎగుమతుల అభివృద్ధి పథకాన్ని, చర్మ వస్తువుల ఉత్పత్తిదారులు సద్వినియోగం చేసికొనగలరన్నభావాన్ని శ్రీ కనుంగో వెలిబుచ్చారు.

పరిశ్రమకు అవసరమైన రసాయనిక పదార్థాలు, ముడిసరుకు కొరత పల్ల చర్మ పరిశ్రమ ఎదుర్కొంటున్న చిక్కులను అయన ప్రస్తావించారు. చర్మ పరిశ్రమకు అవసరమైన ముడిసరుకు అభివృద్ధికి కృషి జరుగుతున్నదని ఆయన చెప్పారు.

ప్రభుత్వ సంస్థల నిర్వాహకులకు విస్తృతాధికారాలు

కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6—తన మంత్రిత్వశాఖ ఆధికారం కిందవుండే ప్రభుత్వ సంస్థలను నిర్వహించే వ్యక్తులకు ఎక్కువగా స్వతంత్రాధికారాలు ఇవ్వడానికి తాను ప్రయత్నిస్తున్నానని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇక్కడ తెలియజేసినట్టు తెలుస్తున్నది.

ప్రభుత్వ సంస్థల నిర్వహణపై ఏర్పడిన కాంగ్రెస్‌పార్టీ సంఘసభ్యులకు శ్రీ సుబ్రహ్మణ్యం ఈ విషయాన్ని వెల్లడించినట్టు తెలుస్తున్నది.

ప్రభుత్వ సంస్థలు సమర్థవంతంగా నిర్వహింపబడేటట్టు చూడడంతోపాటు, ఆ సంస్థల నిర్వాహకుల స్వయం నిర్ణయాధికారానికి ఆటంకాయం కలిగించరాదని మంత్రి అన్నారు.

త్వరితంగా పనులు జరగడానికి, ఈ సంస్థలు నిర్వహించే వారికి ఎక్కువ బాధ్యతలు అప్పగించడం అవసరమని ఆయన చెప్పారు.

లోకసభ అంచనాల సంఘం అధ్యక్షుడు శ్రీ హెచ్. సి. దాసప్ప, ప్రభుత్వ సంస్థల అంచనాల సంఘానికి గల అధికారాన్ని ఈ సంఘ సభ్యులకు వివరించారు.

భూదుల స్వాధీనం సవరణ బిల్లు

రాజ్యసభచే ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6— లోకసభలో తీవ్ర విమర్శకు గురి అయిన భూదుల స్వాధీనం సవరణ బిల్లు ఇన్న రాజ్యసభలో కొట్టిపారి విమర్శలో ఆమోదింపబడింది.

కమ్యూనిస్టునాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా ప్రసంగిస్తూ ఈ బిల్లును ప్రభుత్వ రంగ పరిశ్రమలకు వర్తింప చేయాలన్నారు.

పాలకవర్గం అనుయాయుల ప్రయోజనాలకోసమే ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగిందని మరి కొంతమంది ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

ఈ బిల్లువల్ల సంక్రమించే అధికారాలు లేకుండా దేశాన్ని పారిశ్రామికీకరణ చేయడం సాధ్యమని కాంగ్రెస్ సభ్యులు అన్నారు.

ఆహార, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ చర్చకు సమాధానమిస్తూ, తాను చెల్లించే నష్టపరిహారానికి, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ భూమిని పరితే ఆ భూమిని స్వాధీనం చేసుకొనడానికి తాము అనుమతింపబోమని అన్నారు.

కేంద్ర పాలిత ప్రాంతాల బిల్లు

లోకసభ ఆమోదించినందుకు గోవా ప్రదేశ్ కాంగ్రెస్ హర్షం

పణజిమ్, సెప్టెంబర్ 6—కేంద్రపాలిత ప్రాంతాలలో శాసన సభలు, శాసన మండలులు ఏర్పాటు చేయడానికై చట్టాలు చేయడానికి పార్లమెంటుకు అధికారాన్ని కలిగించే బిల్లును మొన్న లోకసభ ఆమోదించినందుకు గోవా, డయ్యూ, డామన్ ప్రదేశ్ కాంగ్రెస్ తన హర్షం వెలిబుచ్చింది.

కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి గత నెల 30 వ తేదీన ప్రవేశపెట్టబడి, ఏకగ్రీవంగా ఆమోదించబడిన ఈ బిల్లు కేంద్రపాలిత ప్రాంతాలయిన హిమాచల ప్రదేశ్, మణిపూర్, త్రిపుర, గోవా, డామన్, డయ్యూ పుదుచ్చేరిలకు శాసన సభలు ఏర్పాటుకు పీఠం కలిగిస్తుంది ఈ శాసనసభలకు సభ్యులందరు ఎన్నిక కావడంకాని లేక కొందరు సభ్యులు నామినేట్ చేయబడడం కాని జరుగుతుంది.

ప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ, ఈ సవరణ బిల్లును, ప్రదేశ్ కాంగ్రెస్ నిడుమూవళి ముసాయిదాను పరిశీలించడానికై నిన్న ఇక్కడ సమావేశమైంది.

సమావేశానంతరం ఈ కమిటీ ఒక ప్రకటనచేస్తూ, ఇప్పుడు కొత్తగా ప్రజలపై ఏర్పడిన బాధ్యత, ప్రజాస్వామ్య సూత్రాలకు అనుగుణంగా కల్పించబడినదని, వారి రాజ్యాంగ ప్రతిపత్తి హెచ్చయినట్టు దీనివల్ల ఇక్కడ ప్రజలు గుర్తిస్తారని వివరించింది.

ఈ బిల్లు ప్రజాస్వామ్య స్వాతంత్ర్యంగల ప్రాంతాన్ని విస్తరింప చేస్తుందేకాని, దీనివల్ల గోవా, డయ్యూ డామన్‌లలో ప్రస్తుత రాజకీయ పరిస్థితిలో మార్పు కలుగజేయదని ఈ ప్రకటన తెలియజేసింది.

రేడియోలో హిందీ ప్రకటనలు

ప్రత్యేక సంఘంచే నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 — ఆకాశవాణిలో హిందీ భాషలో చేసే ప్రకటనలను పరిశీలించడానికి కేంద్ర రేడియోసమాచారశాఖ మంత్రి ఏర్పాటు చేసిన ప్రత్యేక సంఘం తన నివేదికను సమర్పించినదని రేడియో సమాచార శాఖ ఉపమంత్రి శ్రీ శ్యామ్‌నాథ్ నిన్న రాజ్యసభలో శ్రీ నవాబ్‌సింగ్ చౌహాన్ ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ఈ నివేదిక మొన్న ఒకటవ తేదీన అందినదని, దీనిపై ప్రభుత్వం మరొక మాసంలో తన నిర్ణయాలు తీసుకొంటుందని ఆయన చెప్పారు.

ప్రత్యేక సంఘం మూడు సమావేశాలు జరిపిందని, వారు పరిశీలించే నిమిత్తం హిందీ భాషా ప్రకటనలను అందజేశారని మంత్రి చెప్పారు. ఈ ప్రకటనలను కమిటీ సాకల్యంగా పరిశీలించి, కొన్ని సూచనలను చేసిందని చెప్పారు.

ఆ నివేదికను సభలో ప్రవేశపెడతారా? అని ఒక సభ్యుడు ప్రశ్నించగా, శ్రీ శ్యామ్‌నాథ్, సమాధానమిస్తూ, కమిటీ తన సూచనలను కేంద్ర మంత్రికి తెలియజేసిందని అనూనవలు పరిశీలనలో గలవని, మరొక మాసంలో ప్రభుత్వం దానిపై నిర్ణయాలు చేయగలదని చెప్పారు.

హిందీ ప్రకటనలపై కొన్ని విభేదాలు పొడసూపిన దృష్ట్యా, ఆ నివేదికను పార్లమెంటు ముందు వుంచడం అవసరంకాదా? అని శ్రీ వాజపాయ్ ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ: "ఆ నివేదిక లభ్యంకాదని ఎవ్వరు అనలేదు. కేంద్రమంత్రి దీనిని పరిశీలిస్తున్నారు. దీనిని ఎప్పుడు, ఏ విధంగా ప్రవేశపెట్టాలనే విషయమై అయన నిర్ణయిస్తారు. ఆ నివేదికను ప్రభుత్వం పరిశీలించి, కొన్ని తర్కయం తీసుకొన్న తర్వాతనే దీని ప్లాన్ పెంటులో ప్రవేశపెట్టడమనే సమస్య వస్తుంది." అన్నారు.

"ఇండియన్ ఎలక్ట్రికల్‌వర్క్స్"

ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ చెల్లింపుపై రాజ్యసభలో సభ్యుల ప్రశ్నలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6— 1960జులై నెలలో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న "ఇండియన్ ఎలక్ట్రిక్ వర్క్స్" కంపెనీ ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ చెల్లింపలేదని నిన్న రాజ్యసభలో పలువురు సభ్యులు ప్రశ్నించారు.

వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ కె. సి. రెడ్డి ఈ సందర్భంలో మాట్లాడుతూ, నష్టంతో నడుస్తున్న ఈ సంస్థను మూసివేయకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నదని, కార్మికులు ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసికొని, కంపెనీ శ్రేయస్సుకు కృషి చేయాలని కోరారు.

ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ చెల్లింపు విషయంలో ప్రభుత్వం తమ బాధ్యతను విస్మరించలేదని కాని దానికి వ్యవధి అవసరమని అన్నారు.

అంతకుముందు పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో మాట్లాడుతూ, నిధులు లభ్యంకాని కారణంగా ఉద్యోగులకు చెల్లింపవలసిన ప్రావిడెంట్ ఫండ్ చెల్లింపు జరుగలేదని చెప్పారు.

"బైబిల్ బండారం" ప్రతుల స్వాధీనం

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువును రద్దుచేస్తూ సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6—శ్రీ ఎస్. వి. బ్రహ్మానంద్ అనే ఆయన రచించిన "బైబిల్ బండారం"అనే గ్రంథం ప్రతు లన్నింటిని స్వాధీనం చేసుకొనవలెనని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువును రద్దుచేస్తూ సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

క్రైస్తవమతంపట్ల విద్వేషాన్ని కలిగించేదే ఈ గ్రంథం లక్ష్యమని ప్రకటిస్తూ కమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 99-ఏ సెక్షన్ ప్రకారం రాష్ట్రప్రభుత్వం ఈ ఉత్తరువును జారీచేసింది.

ఈ ఉత్తరువును రద్దు చేయాలని కోరుతూ గ్రంథకర్త పెట్టుకున్న పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు త్రోసివేసింది.

హైకోర్టు ఉత్తరువుపై దాఖలు చేసిన అప్పీల్‌ను ఆమోదిస్తూ, ఈ గ్రంథం విషయంలో తన అభిప్రాయానికి గల కారణాలను రాష్ట్రప్రభుత్వం ప్రకటించలేకపోయిందని సుప్రీంకోర్టు నిర్ణయించింది.

ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధి రాఫిల్‌కు మొన్న రెండవ తేదీన శ్రీమతి నాగరత్నమ్మ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

భాషా అల్పసంఖ్యాక వర్గాల విద్యాభివృద్ధి

వివిధ రాష్ట్రాలలో కృషి ప్రోత్సాహకరంగా వున్నదని కమిషనర్ నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6— వివిధ రాష్ట్రాలలో గల భాషా అల్ప సంఖ్యాక వర్గాలవారికి వారి మాతృ భాషలో ప్రాథమిక విద్యావకాశాలను కలుగజేసి, ఆయా రాష్ట్రాలు సాధించిన అభివృద్ధి "ప్రోత్సాహ" కరమైనదిగా వున్నదని భాషా అల్ప సంఖ్యాకవర్గాల కమిషనర్ పార్లమెంట్ ఉభయ సభలకు నేడు సమర్పించిన తన నాల్గవ నివేదికలో అభివర్ణించారు.

చాల రాష్ట్రాలలో భాషా అల్ప సంఖ్యాక వర్గాలకు చెందిన విద్యార్థులకు వారి మాతృ భాషలో విద్య గరపే పథకాన్ని ప్రవేశపెట్టడం వల్ల, విద్యార్థుల సంఖ్య గత కొద్ది సంవత్సరాలుగా గణనీయంగా పెరిగినదని నివేదికలో పేర్కొన్నారు.

తమ మాతృభాషలో విద్య నభ్యసించడానికి ఇష్టగించని భాషా అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన విద్యార్థుల పేర్లను నమోదు చేయడానికి రిజిస్టర్ల (హాజరువట్టీ)ను ప్రారంభించాలని కమిషనర్ చేసిన సూచనను అమలు జరిపినప్పుడు మాత్రమే ఎంత మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారో అంతనా చేయడం సాధ్యపడుతుందని నివేదికలో తెలియజేశారు.

1961 ఆగస్టు మాసంలో జరిపిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రుల జరిపిన సమావేశంలో కూడ పై సూచన ఆంగీకరింప బడింది.

సెకండరీ విద్యాదశలో సౌకర్యాలు

వివిధ రాష్ట్రాలలో అనేక స్కూళ్ళలో భాషా అల్పసంఖ్యాక వర్గాలవారు తమ మాతృభాషలో విద్య నభ్యసించే నిమిత్తం, సెకండరీ విద్యాదశలో కూడ వారి మాతృ భాషలను ప్రత్యేక సబ్జెక్టుగా ప్రవేశపెట్టారు.

భాషా అల్ప సంఖ్యాకవర్గాల వారికి విద్యావకాశమైన రక్షణలు కల్పించే పథకాలను అమలు జరపడంలో గల ఇబ్బందులను గురించి చెబుతూ, తమ మాతృ భాషలో విద్య నభ్యసించడగోరిన విద్యార్థులు, ప్రాథమిక పాఠశాలలు, సెకండరీ స్కూళ్ళలోను చాల చోట్ల చేరడ వల్ల, ఏ ఒక్క స్కూలులోను తగిన సంఖ్య (విద్యార్థుల) లేకపోవడం చేత వారికి ప్రత్యేకించిన పథకాలను జయప్రదంగా అమలు జరగడం సంభవించడం లేదని కమిషనర్ వివరించారు.

వారికి (భాషా అల్ప సంఖ్యాకవర్గాలు) తగిన పెద్దు పుస్తకాలు, వారి మాతృ భాషలలో బోధించగల ఉపాధ్యాయులు తగిన సంఖ్యలో లేకపోవడం కూడ కారణమేనని ఆయన అన్నారు.

అందుచేత ఈ ఇబ్బందులను అధిగమించడానికి, భాషా అల్ప సంఖ్యాకవర్గాల విద్యార్థుల హాజరువట్టీలను ప్రారంభించడం అత్యవసరమని కమిషనర్ సూచించారు. ఈ విధంగా చేయడంవల్ల వివిధ ప్రాంతాలలో విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకొని, వారి మాతృభాషలలో పెద్దు పుస్తకాలను ప్రచురించి సరఫరా చేయడానికి, కావలసిన సంఖ్యలో ఉపాధ్యాయుల శిక్షణ ఏర్పాట్లు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు అవకాశ మేర్పడ గలదని, తద్వారా దేశంలో భాషా అల్ప సంఖ్యాక వర్గాల విద్యాభివృద్ధి పథకాలు జయప్రదం కాగలవని వివరించారు.

పశ్చిమబెంగాల్, మద్రాసు రాష్ట్రాల కృషి ప్రశంస

భాషా అల్పసంఖ్యాకవర్గాలవారి విద్యాభివృద్ధికి పశ్చిమబెంగాల్, మద్రాసురాష్ట్రాలు చేసిన కృషిని కమిషనర్ తన నివేదికలో ప్రశంసించారు.

పశ్చిమబెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలో గల మూడు కొండప్రాంతాలలో (సబ్ డివిజన్‌లు) నేపాలీభాషను అధికార భాషగా రాష్ట్రప్రభుత్వం గుర్తించడానికి నిశ్చయించినదని తెలియజేశారు.

మద్రాసు రాష్ట్రంలో అల్ప సంఖ్యాక వర్గాలవారికి కలుగజేస్తున్న సౌకర్యాలను, మరికొన్ని ప్రాంతాలలో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టే వివరాలను రాష్ట్రప్రభుత్వం గజెట్‌లో ప్రకటించనట్టు పేర్కొన్నారు.

భారతీయ సంస్థ బకటి రాయ్‌థామ్సన్ సంస్థ సహకారంతో న్యూఢిల్లీలో శాస్త్రీయ విజ్ఞానగ్రంథాలను ప్రచురించడానికి ప్రభుత్వం ఆమోదించిందని న్యూఢిల్లీ వార్త.

అభ్యుదయం సాధనలో ఉపాధ్యాయుని పాత్ర

ప్రముఖమైనదని హైదరాబాద్ సభలో రాష్ట్రవిద్యామంత్రి శ్రీ పి.వి.జి.రాజు ఉద్ఘాటన

ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంలో సంక్షేమనిధికి దేశమంతట విరాళాల సేకరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 6— మనదేశంలో సామ్యవాద సమాజాన్ని ప్రతిష్ఠాపించడానికి ఉపాధ్యాయుని పాత్ర అత్యంత ప్రధానమైనదని, నేడందరు గుర్తిస్తున్నారని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు "ఉపాధ్యాయ దినోత్సవం" సందర్భంలో నిన్న ఇక్కడ జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ చెప్పారు.

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంలో నిన్న ఇక్కడ బహిరంగ సభ ఏర్పాటు చేయబడింది. సభకు రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షత వహించిన సందర్భంలో మాట్లాడుతూ, దేశ సాంస్కృతిక విలువలను, శాస్త్ర విజ్ఞానాన్ని ఉపాధ్యాయుడు, నేటి యువతరానికి సుబోధకం చేయడంపైననే, సమాజ పురోభివృద్ధి ఆధారపడి వున్నదని చెప్పారు.

ఆయనికా ఇలా అన్నారు: "పరంగంలో ఏమార్గంలో నైనప్పటికి సాధించగల అభివృద్ధి ఒక్క ఉపాధ్యాయుని ద్వారా మాత్రమే సాధ్యపడగలదు. భారతదేశంలో ఉపాధ్యాయులకు సముచిత స్థానం, గౌరవం వున్నవి. భారతీయుల జీవితంలో గురువులను గౌరవించడం ఒక ప్రధానమైన భాగగా వుంటూవస్తున్నది.

"రాష్ట్రంలో ఉపాధ్యాయుల సంక్షేమం నిమిత్తం అనేక పథకాలు రూపొందించబడినాయి. ఉపాధ్యాయుల పదవీ విరమణ కాలాన్ని 58 సంవత్సరాలకు పొడిగించడం జరిగింది. వారు 60 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత కూడ ఉపాధ్యాయవృత్తిలో సమాజసేవ చేయగల అవకాశాలను కలుగజేసే సమస్యను గురించి ప్రభుత్వం యోచిస్తున్నది."

ఉపాధ్యాయులు రాజకీయాలతో ప్రమేయం లేకుండా తమ భావాలను వెలిబుచ్చవచ్చునని మంత్రి సలహా ఇచ్చారు.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ దేశసేవకు విద్యామంత్రి తన అభినందనలు తెలుపుతూ, ప్రముఖ ఉపాధ్యాయులైన డాక్టర్ రాధాకృష్ణన్ జన్మదినోత్సవం రోజుననే "ఉపాధ్యాయ దినోత్సవాన్ని" జరపడం అత్యంత ముదావహమని అన్నారు.

ఆంతకముందు రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. గుప్తా సభికులకు స్వాగతం చెప్పారు. ఉపాధ్యాయ దినోత్సవం ప్రాముఖ్యాన్ని గురించి శ్రీ గుప్తా వివరించారు. శ్రీ వి. పి. రాఘవాచారి (ఎమ్ ఎల్. సి.) ఉపాధ్యాయుని సంక్షేమానికి కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి శ్రీ వామనరావు అంజుట్టి, శ్రీమతి సుదర్శనం ప్రభృతులు కూడా ప్రసంగించారు.

జంట నగరాలలో వున్న వందలాది ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు సభకు హాజరైనారు. సభలో పాల్గొన్న వారిలో రాష్ట్రఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, సమాచారశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, వ్యవసాయ మంత్రి శ్రీ జంగారెడ్డిగారలు కూడ వున్నారు.

ఢిల్లీలో ఉపాధ్యాయ దినోత్సవం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6—దేశంలోగల 15 లక్షల మంది ఉపాధ్యాయులు నిన్న "ఉపాధ్యాయ దినోత్సవాన్ని" అతివైభవోపేతంగా జరుపుకున్నారు.

రాష్ట్రపతి మొదలుకొని పేదరైతు వరకు ఉపాధ్యాయ సంక్షేమ నిధికి తమకు తోచిన విరాళాలను అందజేశారు.

ఉపాధ్యాయ సంక్షేమ నిధికి రాష్ట్రపతి రాధాకృష్ణన్ నిన్న 1001 రూపాయలు విరాళమిచ్చారు. ప్రధాని నెహ్రూ, ఇతర కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, వ్యాపారులు, అధికారులు సంక్షేమ నిధికి ఉదారంగా విరాళాల నందజేశారు.

నగరంలోని ఉపాధ్యాయు లందరు తమ సంక్షేమనిధికి ఒక రోజు వేతనాన్ని విరాళంగా ఇచ్చారు.

గత నాలుగు రోజులు ఈ సంక్షేమ నిధికి నగరంలో విరాళాలు సేకరించారు. ఇంతవరకు ఎంత డబ్బు సేకరించినదీ ఖచ్చితంగా తెలియక పోయినప్పటికి, ఈ ఉద్యమం జయప్రదమైనదని భావిస్తున్నారు.

విరాళాల సేకరణ సందర్భంలో కేంద్ర విద్యాశాఖ ఉపమంత్రిణి శ్రీమతి సౌందరం రామచంద్రన్ నగరంలోని అనేక వాడలలో ప్రసంగించి ఉపాధ్యాయుని పాత్ర ప్రాముఖ్యాన్ని గురించి వివరించారు.

ఢిల్లీ మేయరు, విద్యాశాఖ ఉన్నతోద్యోగులు కూడ వివిధ విద్యా సంస్థలలో ప్రసంగించారు.

బొంబాయిలో

బొంబాయిలో సామూహిక సంక్షేమం, ఉపాధ్యాయ సంఘాలకు చెందిన కార్యకర్తలు నిన్న ఉదయం నగరంలో ఉపాధ్యాయ సంక్షేమ నిధికి దూరి విరాళాలు సేకరించారు.

చండీఘర్‌లో నిన్న గొప్ప బహిరంగ సభ ఏర్పాటు చేయబడింది బాలబాలికల పురోభివృద్ధికి ఆశేష కృషి చేయగలమని ఉపాధ్యాయులు తమ నిశ్చయం ప్రకటించారు.

జైపూర్‌లో రు. 1114 విరాళం

జైపూర్‌లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవానికి రాజస్థాన్ గవర్నర్ డాక్టర్ సంపూర్ణానంద్ ప్రారంభోత్సవం చేశారు.

రాజస్థాన్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శ్రీ బాల్చంద్ బేడ్ సంక్షేమనిధి నిమిత్తం వెయ్యి. 111 రూపాయలను గవర్నర్‌కు విరాళంగా అందజేశారు.

లక్నో, శ్రీనగర్‌లలో కూడ ఈ ఉత్సవాలు వైభవోపేతంగా జరిగాయి.

విజయవాడలో

విజయవాడ, సెప్టెంబరు 6— స్థానిక విద్యానికేతన్ లో, పికేతన్ ప్రిన్సిపాల్ శ్రీ యస్. వి. యల్. నరసింహం అధ్యక్షతన రాష్ట్రపతి రాధాకృష్ణన్ జన్మదినోత్సవం జరిగింది.

అధ్యక్షులు శ్రీ నరసింహం ప్రసంగిస్తూ, డాక్టర్ రాధాకృష్ణన్ స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ దేశసేవాపాత్రతను వహించినవారని ఉన్నతాదర్శాలు, పవిత్రజీవితం, తత్వదృక్పథం, బహుగ్రంథకర్తృత్వం, రాజకీయపరిజ్ఞానం, బుద్ధిసూక్ష్మత, నిర్మాణాత్మక విమర్శనాశక్తిగల సద్గురువునే, దేశాధ్యక్ష పదవి వరించిన అధ్యాపకులకిది గర్వకారణమని అన్నారు.

శ్రీ సి. యన్. శర్మ ప్రసంగిస్తూ డాక్టర్ రాధాకృష్ణన్ దేశాన్ని పాలిస్తున్న రాజర్షి, సద్గురువు, వివేకియని శ్లాఘించారు.

తాడేపల్లిలో

తాడేపల్లి పరిషత్ మిడిల్‌స్కూలులో రాష్ట్రపతి రాధాకృష్ణ జన్మదినోత్సవం జరుపబడింది. జన్మదినోత్సవ సభలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. రాధాకృష్ణ జీవిత చరిత్రను ప్రధానోపాధ్యాయులు శ్రీ మహాశిఖట్టు సత్యనారాయణరాజు వివరించారు.

సామర్లకోటలో

మునిసిపల్ జూనియర్ బేసిక్‌స్కూల్‌పై శ్రీ సుదాన్‌సింగ్ క్షత్రియ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ పండితుని చిత్రపటానికి విద్యార్థులు వందనం చేశారు.

పాఠశాల విద్యార్థులు రాష్ట్రపతిపై గేయములను పాడి వినిపించారు. పురపాలక సంఘం ప్రత్యేకోద్యోగి శ్రీ పి. బాలకృష్ణారావు అధ్యక్షతన సభ జరుపబడింది, విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

ప్రధానోపాధ్యాయుని వందన సమర్పణతో సభ ముగిసింది. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలకు అన్ని విధముల సహాయపడగలనని శ్రీ పెద్దిరెడ్ల వీరాస్వామి హామీ యిచ్చారు.

ఢిల్లీలో రాష్ట్రపతి జన్మదినోత్సవం వేడుకలు

రెండు వేల మంది బాలబాలికల నృత్యగాన ప్రదర్శనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6 — రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ 74 వ జన్మదినోత్సవ సందర్భంగా ఢిల్లీలోని వివిధ పాఠశాలలకు చెందిన రెండు వేల మంది బాల బాలికలు నిన్న సాయంత్రం రాష్ట్రపతి భవనానికి వెళ్ళి తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

వారు మొదట ఉద్యానవనంలో రాష్ట్రపతి సమక్షంలో నృత్యగానం చేసి, రాయబడిన ప్రసంగాన్ని ఆయనకు సమర్పించారు.

అనంతరం గాయక బృందం "రవీంద్ర సంగీత" కార్యక్రమంలో పాల్గొన్నారు.

డాక్టర్ రాధాకృష్ణన్ అశోక హాల్‌లో ఏర్పాటు చేయబడిన వాద్య సంగీత సమ్మేళనానికి హాజరైనారు. ఈ సమ్మేళనం రెండు గంటలపాటు జరిగింది.

ఢిల్లీలో సోవియెట్ రాయబారి శ్రీ బి.ఎ. జెర్‌డిన్‌కోవ్, సౌ వియెట్ అధ్యక్షుడు శ్రీ బ్రెజ్నేవ్, ప్రధాని కృశ్చేవ్ పంపిన శుభాకాంక్షసందేశాలను డాక్టర్ రాధాకృష్ణన్‌కు అందజేశారు.

ఇండోనీసియా అధ్యక్షుడు సుకర్నో భారతరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు జన్మదినోత్సవసందర్భంలో తనశుభాకాంక్షలు తెలియజేస్తూ సందేశం పంపారు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్ శుభాకాంక్షలు

హైదరాబాద్, సెప్టెంబర్ 6 — మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు ఆయన జన్మదినోత్సవం సందర్భంలో నిన్న ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సందేశం పంపారు.

సెంట్రల్ ఫార్మసీ ఇన్‌స్టిట్యూట్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6—సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ ఏర్పాటు చేయవలసినదిగా ఇండియా ఫార్మసీ కౌన్సిల్ చేసిన ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రిణి డాక్టర్ సుశీలా నయ్యర్ నిన్న లోకసభలో తెలియజేశారు.

తృతీయ ప్రణాళికలో ఎరువుల ఉత్పత్తి

పరిశ్రమల సలహా సంప్రతింపుల సంఘం చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6— తృతీయ ప్రణాళిక కాలంలో ఎరువుల ఉత్పత్తి సమస్యను గురించి నే దిక్కడ జరిగిన ఉక్కు, భారీ పరిశ్రమలకు చెందిన సలహా సంప్రతింపుల సంఘం సమావేశంలో చర్చ జరిగింది.

ఈ సమావేశానికి ఉక్కుభారీ పరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

తృతీయ ప్రణాళికలో పదిలక్షల టన్నుల నైట్రోజన్‌ను, 40 లక్షల ఫాస్ఫరస్ పెంటాక్సైడ్ ఉత్పత్తి చేయవలెనన్న లక్ష్యం సాధించబడగలదన్న ఆశాభావాన్ని పరిశ్రమల శాఖ వ్యక్త పరచింది.

విదేశాలలోని భారతీయులు

బన్మతి బియ్యం ఎగుమతికి